RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 25 ఫిబ్రవరి 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:225

## రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు× ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిసిన టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నేతలు× ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు..652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం.... ముఖ్యమంత్రిని కలిసినతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (ఏంఅ),తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు

## సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో ఈఎస్ఐ వ్యవస్థాపక దినోత్సవం



హైదరాబాద్, ఫిబ్రవరి 24 : సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో నిర్వహించిన ఈఎస్ఐ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, ఈఎస్ఐసీ రీజినల్ డైరెక్టర్ రాజీవ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దూరదృష్టితోనే కనీస వేతనాలు, కార్మికుల హక్కులు, వారి భద్రత కోసం ఈఎస్ఐ కార్పొరేషన్ స్థాపించబడిందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న ఆ నిర్ణయం దేశంలోని లక్షలాది కార్మిక కుటుంబాలకు ఆరోగ్య భరోసాను కల్పించిందన్నారు.తన కుటుంబానికి కార్మిక సంక్షేమంతో ప్రత్యేక అనుబంధం ఉందని, తన తండ్రి కేంద్ర మరియు రాష్ట్ర కార్మిక మంత్రిగా సేవలందించారని మంత్రి గుర్తు చేశారు. గతంతో పోలిస్తే ఈఎస్ఐ ఆసుపత్రుల్లో సదుపాయాలు విస్తృతంగా మెరుగుపడ్డాయని తెలిపారు.రోగికి వైద్యంతో పాటు ధైర్యం ఇవ్వడం కూడా వైద్యుల బాధ్యత అని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై విమర్శలు వినిపించినా, ఈఎస్ఐ ఆసుపత్రుల సేవలపై పెద్దగా ఫిర్యాదులు రావని ఆయన అన్నారు .దేశంలోని పేదలకు అత్యవసరంగా అవసరమయ్యేవి విద్య, వైద్యం మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రులు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న ఈ కాలంలో, ఈఎస్ఐ వంటి సంస్థలు కార్మికులకు నాణ్యమైన వైద్యసేవలను అందించడం అభినందనీయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికులకు వైద్య సేవల విషయమా లో చిత్తశుద్ధి తో పనిచేస్తోందని, ఈఎస్ఐ సేవలను మరింత విస్తరించేందుకు ముఖ్యమంత్రి శంషాబాద్‌లో కొత్త ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయించేందుకు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.చెన్నూరులో 50 పడకలతో ప్రారంభమైన చిన్న ఆసుపత్రి ప్రస్తుతం పూర్తిస్థాయిలో సేవలందిస్తోందని మంత్రి తెలిపారు. అలాగే 18 ఇూఎఅ డిస్పెన్సరీలు రద్దవుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే కేబినెట్‌లో చర్చించి, వాటి నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.ఈఎస్ఐ ఆసుపత్రిలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించడం గొప్ప విషయమని, అవయవదాతలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈఎస్ఐ ద్వారా కార్మికులకు మరింత విస్తృతంగా, సమర్థవంతంగా సేవలు అందేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

## తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు:



హైదరాబాద్ మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్న సమావేశాలుమార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం.మార్చి 20న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయం..తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 16 నుంచి 30వ వరకు సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. సమావేశాల తొలిరోజైన మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగిస్తారు. అనంతరం మార్చి 17, 18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుపుతారు. మార్చి 20వ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

### ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
### తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
### "గ్రోత్ ఎక్స్ 2026" సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ విజన్ 2047" ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి "క్యూర్ - ప్యూర్ - రేర్" అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామన్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే "ఎకో సిస్టం"కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మీడియేట్ ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఐదు నిమిషాల వరకు అనుమతి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



హైదరాబాద్ , ఫిబ్రవరి 24 : రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియేట్ ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలోనైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు.ఈసారి మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

## అంబర్‌పేట్‌లో విషాదం.. ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 24, అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆర్థిక ఇబ్బందులే ఈ ఘోర నిర్ణయానికి కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. మృతులను రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), మరియు కుమారుడు శశాంక్ (24) గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.రామరాజు స్థానికంగా హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా వ్యాపారంలో నష్టాలు రావడంతో రామరాజు అప్పుల పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రామరాజు ఇంటి తలుపులు తెరుచుకోకపోవడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. తలుపులు తెరిపించి చూడగా లోపల ముగ్గురూ విగతజీవులుగా కనిపించారు.రామరాజు, మాధవి ఉరివేసుకుని ప్రాణాలు తీసుకోగా, శశాంక్ తన మణికట్టు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పుల భారం పెరిగిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై కుటుంబమంతా ఈ విపరీత నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు.. కేసు నమోదు చేసి ఆర్థిక లావాదేవీల కోణంలో విచారణ జరుపుతున్నారు.

# ప్రజాబలం

## 25 ఫిబ్రవరి 2026 బుధవారం


## ఏటా 54 వేల కోట్ల రూపాయల దానం

దేశంలో దాతృత్వ కథలు సంపన్నులతో మొదలవుతాయి. ఆ తరువాతే సామాన్యుల వంతు.సంపన్నుల్లో కార్పోరేట్ సంస్థల సామాజిక బాధ్యత బడ్జెట్లు, బిలియనీర్లు ఇచ్చే కోట్ల రూపాయల వంటి ఆకర్షణీయ అంశాలు చాలా ఉన్నాయి.కానీ భారత్‌లో సామాన్యులు చేసే దానధర్మాలే ఎక్కువని ఓ నివేదిక చెబుతోంది.సంస్థాగత పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థలు దాతృత్వంలో పెద్ద పాత్ర పోషిస్తున్నాయనే సంప్రదాయ వాదనను 'హౌ ఇండియా గివ్స్ 2025 నివేదిక' సవాలు చేస్తోంది.దీన్ని అశోకా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రఫీ రూపొందించింది.దాతృత్వంలో పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థల కంటే ఎక్కువగా సాధారణ, మధ్య తరగతి వర్గం పెద్ద పాత్ర పోషిస్తున్నట్లు ఈ నివేదిక చెబుతోంది.భారత్‌లో గృహస్తులు ఏటా నగదుతో పాటు దుస్తులు, ఇతరత్రా వస్తువుల రూపంలో దాదాపు '54వేల కోట్ల రూపాయలు' స్వచ్ఛందంగా ఇస్తున్నారని ఈ నివేదిక అంచనా వేసింది.వారిలో 68 శాతం మంది ఏదో ఒక రూపంలో దానం చేస్తున్నట్లు నివేదిక తెలిపింది. ఇందులో 48 శాతం మంది ఆహారం, దుస్తులు లేదా ఇంట్లో వాడి పడేసిన వస్తువులు, 44 శాతం మంది నగదుగానూ, 30 శాతంమంది లాభాపేక్షలేని, మతపరమైన సంస్థలతో కలిసి అందించే స్వచ్ఛంద సేవ రూపంలో ఉంది.అన్నదానం కోసం ఇచ్చే విరాళాల్లో ఎక్కువ శాతం మతపరమైన ఉచిత అన్నదాన పథకాలకు వెళుతోంది. అలాగే ఈ సంస్థలు ప్రకృతివిపత్తులవేళ అందించే సాయంతోపాటు ఇతర పనులలోనూ స్వచ్ఛందంగా పాల్గొంటున్నాయి."భారత్ ప్రజల్లో దాతృత్వగుణం ఎక్కువ. సంపన్నుల కంటే సాధారణ ప్రజలు విరాళాలు ఇవ్వడంలో, దాన ధర్మాలు చేయడంలో పెద్ద పాత్ర పోషిస్తున్నారని మా పరిశోధనలో తేలింది. దాతృత్వం దేశ ప్రజల్లో సాంస్కృతికంగా, విస్తృతంగా ఇమిడి పోయింది" అని అశోకా యూనివర్సిటీలో సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రఫీ హెడ్ జిన్నీ ఉప్పల్ చెప్పారు.భారతీయుల్లో ఉదారత్వం కేవలం సంపన్నుల్లోనే కాదు, మత విశ్వాసాలను పాటించే సమూహాలు, ప్రత్యక్షంగా అడిగే సాయాలు, ఆదాయంతో సంబంధం లేకుండా సాధారణ ప్రజలు చేసే దానాలతో ఇది ముడి పడి ఉంది.భారత్‌లోని 20 రాష్ట్రాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 7 వేల మంది అభిప్రాయాలు సేకరించి ఈ నివేదిక రూపొందించారు.ఈ విశ్లేషణ నేషనల్ శాంపిల్ సర్వే మీద ఆధారపడి ఉంది. రోజువారీ దాతల వివరాలను పొందుపరిచేందుకు ప్రభుత్వం భారీ స్థాయిలో గృహ వినియోగానికి సంబంధించి సర్వే నిర్వహిస్తుంది. దీన్ని నేషనల్ శాంపిల్ సర్వే చేపడుతుంది.ఈ సర్వేలో పాల్గొన్నవారు మూడు నెలల కాలంలో తాము ఎంత తరచుగా, ఎంత మొత్తం విరాళంగా ఇచ్చామో చెప్పారు.వార్షిక అంచనాలను రూపొందించేందుకు సర్వేలో సేకరించిన అంశాల ఆధారంగా నివేదికలో అంశాలను నిర్ధరించారు.ఈ సర్వే 'రోజువారీ దానాల'ను పరిశీలించింది. బిచ్చగాళ్లకు సాయం చేయడం, కుటుంబం లేదా స్నేహితులకు వ్యక్తిగతంగా సాయపడటం, సంస్థాగత, మతేతర సంస్థలకు విరాళాలు ఇవ్వడం లాంటివి ఇందులో ఉన్నాయి.అంతే కాకుండా ఇది "విడిగా ఇవ్వడాన్ని" (రిటైల్ గివింగ్) కూడా పరీక్షించింది. రిటైల్ గివర్స్ అంటే సంపన్నులు కాకుండా, సాధారణ వ్యక్తులు లాభాపేక్ష లేని సంస్థలకు ఇచ్చే విరాళాలు. ఈ సర్వే దానానికి సంబంధించి విస్తృత పరిధిలో డేటాను సేకరించింది. అందులో వ్యక్తులకు నేరుగా సాయమందించడం, మత సంస్థలకు విరాళాలు ఇవ్వడం లాంటివి ఉన్నాయి.సామీప్యత, విశ్వాసం అధారంగానే చాలా మంది దానాలు చేస్తున్నట్లు సర్వే గుర్తించింది.విరాళాలు ఇచ్చే వారిలో దాదాపు 40 నుంచి 45 శాతం మంది ప్రజలు మతపరమైన సంస్థలకు ఇస్తున్నారు.ఇందులో ఎక్కువ వాటా పట్టణ ప్రాంతాల్లోని బిచ్చగాళ్లు, నిరాశ్రయులకు వెళుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో మతపరమైన సంస్థలకు ఎక్కువ విరాళాలు అందుతున్నాయి."దానం చేయడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తున్నది ఏంటని మేము అడిగినప్పుడు మతపరమైన విశ్వాసమే తమకు ప్రేరణ అని 90శాతం మందికి పైగా చెప్పారు" అని అశోకా యూనివర్సిటీలో సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రపీ పరిశోధన అధిపతి క్రిషాను చక్రవర్తి చెప్పారు.వ్యక్తిగతంగా వచ్చి నేరుగా అడగడం, ప్రచారం, ఇళ్ల వద్దకు విరాళాలు సేకరించేవారు, ప్రార్థనా స్థలాలు లేదా బహిరంగ ప్రదేశాలు ఏదైనా కావచ్చు ప్రజలు ఇలాంటి చోటనే విరాళాలు ఇస్తున్నారు. అంతే కానీ డిజిటల్ ప్రచారాలు లేదా విరాళాలు సేకరించే కార్యక్రమాలను పెద్దగా పట్టించుకోవడం లేదు.చదువుకు దాన గుణానికి పరస్పర సంబంధం ఉందని సర్వేలో తేలింది. రోజువారీ దాన ధర్మాలు చేసే వారిలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఎక్కువ మంది ఉన్నారు.అయితే దాన ధర్మాలు చేయడం కేవలం సంపన్నులు, చదువుకున్న వాళ్లకే పరిమితం కాదు. నెలకు రూ.4వేల నుంచి రూ.5వేలు సంపాదించే వారిలోనూ సగం మంది దానం చేస్తున్నారు. వారి సంపాదన పెరిగే కొద్దీ దానాలు చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోంది.ఇందులో లింగపరమైన అంశాలు చిన్నవే అయినా స్పష్టంగా ఉన్నాయి. మగాళ్ల పెత్తనం ఉన్న ఇళ్లలో కాస్త ఎక్కువగా మతపరమైన దానాలు చేస్తుంటే, మహిళల పెత్తనం ఉన్న ఇళ్లలో నిరుపేదలకు దానం చేయడం ఎక్కువగా ఉంది."ఈ సర్వేలో కీలకమైన అంశం ఏంటంటే భారతీయుల్లో రోజువారీ దానాలు చేయడం అనేది అప్పుడప్పుడు కాకుండా క్రమబద్ధంగా ఉంది" అని ఉప్పల్ చెప్పారు."ఇది ఆదాయం, వయసు, లింగం, గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా అన్ని చోట్లా, అందరిలోనూ ఉంది. దైనందిన సామాజిక జీవితంలో కనిపిస్తూనే ఉంటుంది" అన్నారు.మరో ముఖ్య విషయం ఏంటంటే, భారత్‌లో మొత్తం దానధర్మాల్లో రోజూ దానం చేసే వారి వాటా 15శాతం వరకు ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి.పదిహేను శాతమే అయినప్పటికీ వ్యవస్థీకృత సామాజిక రంగానికి అందుతున్న ప్రైవేట్ డొనేషన్లలో మూడోవంతుగా ఉంది."రోజూ దానం చేసే వాళ్లు ఇచ్చేది కొద్ది మొత్తమే అయినా, సామాజికంగా ప్రభావం చూపడంలో ప్రజల భాగస్వామ్యాన్ని సూచిస్తోంది" అని ఉప్పల్ చెప్పారు.సర్వేలో ప్రజల నుంచి వచ్చిన సమాధానాలను వారి రోజువారీ ఖర్చులతో కలిపి చూసినప్పుడు, ప్రజలు ఖర్చు చేసే తీరుతెన్నులు దానధర్మాలు చేయడానికి ఎలా దోహద పడుతున్నాయో పరిశీలించారు.ఇంటి ఖర్చులు పెరిగే కొద్దీ, విరాళాలు ఇవ్వడం, దానం చేసే మొత్తం కూడా పెరుగుతున్నట్లు సర్వే గుర్తించింది."ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ కూడా ఒకటి. భారత జీడీపిలో ప్రజల వినిమయశక్తి ప్రధాన భాగం. గృహ వినియోగం విస్తరిస్తున్న కొద్దీ, దాన ధర్మాలు, విరాళాలు పెరిగే అవకాశం ఉంది" అని ఉప్పల్ చెప్పారు.అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ప్రజల రోజువారీ దాన ధర్మాలు, విరాళాలు ఎన్జీవోలకు వెన్నెముక లాంటివి.ఈ సర్వేను మత పరమైన వేడుకలు, పండుగలు తక్కువగా ఉండే మార్చ్- ఏప్రిల్ మధ్య నిర్వహించినట్లు ఉప్పల్ తెలిపారు."మతపరమైన సంస్థలకు ఇచ్చే వ్యక్తిగత విరాళాలు ఎక్కువగా ఉండటంతో మతపరమైన సందర్భాలు ఉన్న నెలల్లో ప్రజల్లో ఎక్కువ మంది విరాళాలు ఇస్తారని భావించవచ్చు" అని ఆమె అన్నారు.

## 27 సంవత్సరాల విరామం తర్వాత ఎన్నికల కమిషనర్ల జాతీయ రౌండ్ టేబుల్ సమావేశం



న్యూఢిల్లీ ఫిబ్రవరి 24 ;న్యూఢిల్లీలోని భారత్ మండపంలో మంగళవారం జరిగిన ఇఅఎ ,రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల జాతీయ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి. ఐ.రాణి కుముధిని పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు ,డాక్టర్ వివేక్ జోషి అధ్యక్షత వహించారు. 27 సంవత్సరాల విరామం తర్వాత ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరుగడం విశేషం . చివరి రౌండ్ టేబుల్ సమావేశం 1999 సంవత్సరంలో జరిగింది.

## ఇక కేరళం...



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. కేరళ పేరును "కేరళం"గా మార్చడానికి ఆమోదం తెలిపింది. భాష ఆధారంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, కేరళకు కేరళం అని పేరు పెట్టాలనే డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను కేంద్ర మంత్రి మండలి ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. కేరళ పేరును "కేరళం"గా మార్చడానికి ఆమోదం తెలిపింది. భాష ఆధారంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, కేరళకు కేరళం అని పేరు పెట్టాలనే డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను కేంద్ర మంత్రి మండలి ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ సంవత్సరం జరగనున్న కేరళం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ చర్య తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.మంగళవారం (ఫిబ్రవరి 24, 2026)న ప్రధానమంత్రి కార్యాలయం కొత్త భవనం 'సేవా తీర్థ్'లో కేంద్ర మంత్రివర్గ తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా రాష్ట్ర పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేరళ శాసనసభ జూన్ 24, 2024న ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మొదటి ప్రతిపాదనను సమీక్షించి, కొన్ని సాంకేతిక మార్పులను సూచించింది. దీంతో కేరళ శాసనసభ రెండవసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు ఇవాళ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో జాబితా చేసిన అన్ని భాషలలో దక్షిణాది రాష్ట్రం పేరును కేరళ నుండి "కేరళం"గా మార్చాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేరళ అసెంబ్లీ ఆగస్టు 2023లో ఇదే విధమైన ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. అయితే హోమ్ మంత్రిత్వ శాఖ కొన్ని సాంకేతిక మార్పులను సూచించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో, భారతీయ జనతా పార్టీ కేరళ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ, రాష్ట్ర అధికారిక పేరును "కేరళ" నుండి "కేరళం" గా మార్చాలని డిమాండ్ చేశారు. "కేరళం" అనే పేరు మలయాళ భాషకు, రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపుకు లోతుగా అనుసంధానించబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ పోలీసులకు చుక్కెదురు

విజయవాడ, ఫిబ్రవరి 24, సీనియర్ ఐపీఎస్, ప్రస్తుతం బిహార్ ఐజీ (ఫైర్ సర్వీసెస్)గా పనిచేస్తున్న ఎం. సునీల్ నాయక్ అరెస్టు చేసేందుకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ పోలీసులకు ఎదురుదెబ్బ తగిలింది. సునీల్ నాయక్‌ను ఏపీకి తరలించేందుకు అనుమతి (ట్రాన్సిట్ రిమాండ్) ఇవ్వాలని కోరుతూ ఏపీ పోలీసులు దాఖలు చేసిన దరఖాస్తును పాట్నా సివిల్ కోర్టు తిరస్కరించింది. ఈ అరెస్టు ప్రక్రియలో ఏపీ పోలీసులు అనుసరించిన విధానంలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని పట్నా కోర్టు పేర్కొంది. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. మరో 30 రోజుల పాటు ఐపీఎస్ సునీల్ నాయక్ పై అరెస్ట్ లాంటి ఎలాంటి చర్యలు తీసుకోరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందిఏపీ పోలీసుల తీరుపై పట్నా సివిల్ కోర్టు మండిపడినట్లు తెలుస్తోంది. ఎస్పీ దామోదర్ సహా దర్యాప్తు అధికారులు పాటించాల్సిన కనీస నిబంధనలను కూడా అనుసరించకుండా ఓ ఐపీఎస్ ఇంట్లోకి చొరబడటం ఏంటని ప్రశ్నించింది. సంబంధిత కేసు ఎఫ్ఐఆర్‌లో పేరు లేదు.. కేసు డైరీ లేదు. స్థానిక కోర్టు నుంచి ఎలాంటి వారెంట్ లేకుంటే సామాన్యుడ్ని కూడా అరెస్ట్ చేయలేరు. ఒక ఐపీఎస్ అధికారిని అరెస్టు చేయడానికి రూల్స్ పాటించరా అని పట్నా సివిల్ కోర్టు ప్రశ్నించింది. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు వివరాలను కోర్టుకు అందజేసి బిహార్ ఐజీ సునీల్ నాయక్ అరెస్టు చేస్తామని.. ట్రాన్సిట్ వారెంట్ జారీ చేయాలని కోరగా కోర్టు అందుకు అనుమతించలేదు. బాధ్యత గత అధికారి విషయంలో ఏపీ పోలీసులు, దర్యాప్తు టీం ఎలాంటి రూల్స్ పాటించకపోవడం, సీనియర్ ఐపీఎస్ పట్ల దురుసుగా వ్యవహరించారని కోర్టు అభిప్రాయపడింది. విచారణ సందర్భంగా ఏపీ పోలీసుల వద్ద సరైన అరెస్ట్ వారెంట్ లేకపోవడం, కేస్ డైరీని అప్‌డేట్ చేయకపోవడంతో పాటు స్థానిక పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టు పేర్కొంది. కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా అరెస్టు ప్రక్రియ ఉండరాదని పేర్కొంటూ పట్నా సివిల్ కోర్టు ఐపీఎస్ సునీల్ నాయక్ ట్రాన్సిట్ రిమాండ్‌ను రిజెక్ట్ చేసింది. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు (అప్పటి నరసాపురం ఎంపీ) 2021లో అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజద్రోహం కేసులో రఘురామకృష్ణరాజును సీఐడీ అరెస్ట్ చేసింది. ఆ సమయంలో కస్టడీలో ఉండగా తనను కొట్టారని, ఈ కుట్రలో పలువురు ఉన్నతాధికారుల పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. తనను పోలీస్ కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారని, తనపై హత్యాయత్నం జరిగిందని 2024లో గుంటూరులో ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్నారు. కేసు విచారణ పూర్తయ్యేవరకు, లేదా రిటైర్మెంట్ ఏది ముందుగా వస్తే అప్పటివరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఏపీ సీఐడీలో డీఐజీగా పనిచేస్తున్న ఐపీఎస్ సునీల్ నాయక్ ఈ కేసులో ఏ7గా ఉన్నారు. ఈ కేసులో కేవలం సునీల్ నాయక్ మాత్రమే కాకుండా, అప్పటి సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్, మాజీ ఏజీ, తదితరులపై కూడా ఆరోపణలు ఉన్నాయి.ఒక రాష్ట్రంలో అరెస్ట్ చేసిన వ్యక్తిని మరో రాష్ట్రంలోని సంబంధిత కోర్టుకు తరలించడానికి స్థానిక కోర్టు నుంచి అనుమతి పొందే ప్రక్రియను 'ట్రాన్సిట్ రిమాండ్' అంటారు. అయితే కేసుకు సంబంధించి పూర్తి వివరాలు, కేసు తీవ్రతను తెలిపే విషయాలు కోర్టుకు సమర్పిస్తే ట్రాన్సిట్ వారెంట్‌కు అనుమతి లభిస్తుంది. అయితే సరైన ఆధారాలు లేకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కోర్టులు ట్రాన్సిట్ రిమాండ్ తిరస్కరిస్తుంటాయి. బిహార్ ఐజీ సునీల్ నాయక్ విషయంలో ఇదే జరిగింది. బిహార్ లో అరెస్ట్ చేసి ఏపీకి తరలించి కోర్టులో హాజరుపరచాలని భావించిన పోలీసులకు ఎదురుదెబ్బ తగిలింది.

## రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది

### ఆదిలాబాద్ జిల్లా జైలులో మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను పరామర్శించిన కేటీఆర్



ఆదిలాబాద్ ఫిబ్రవరి 24 ; : ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు.'మరికొన్ని మున్సిపాలిటీలలోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారు' అని కేటీఆర్ చెప్పారు.'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.'నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

## గుడివాడ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తల నిరసన ధర్నా

### కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాడ్యుయేట్ అమలకు గైడ్లైన్స్ ఇవ్వాలి

కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం ; అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండోరోజు గుడివాడ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాట్యుట్ అమలకు గైడ్లైన్స్ రూపొందించాలని, వేతనాలతో కూడిన మెడికల్ లీవ్ తదితర డిమాండ్లు అమలు పరచాలని రెండు రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడి కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గం లోని అంగన్వాడీ కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# ఫీజు రీఎంబర్స్మెంట్ మీద స్పందించకపోతే విద్యార్థి లోకం తిరగబడుతుంది

**కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల.రేవంత్ రెడ్డిది బండరాయి లాంటి ప్రభుత్వం.**
**మానవత్వం లేని ప్రభుత్వం.మనిషైతే ప్రాణం విలువ తెలుస్తుంది.**
**భూములు అమ్మి డబ్బులు డిల్లీకి పంపిస్తున్నాడు.**
**కేసీఆర్ లెక్కనే ఈ సీఎం చుట్టూ కూడా ల్యాండ్ మాఫియా తయారయ్యింది.**
**పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది.**
**హైడ్రా భూమాఫియాకు కొమ్ము కాస్తుంది.**
**చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి.**
**దేనికైనా హద్దు పద్దు ఉంటుంది.మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ హెచ్చరిక**

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ;ఫీజు రీఎంబర్స్మెంట్ రాలేదని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రేవంత్ రెడ్డి సర్కార్కు చీమకుట్టినట్టు కూడా లేదని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ విమ్మర్శించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, మేధావులు, ఎస్సీ ఎస్టీ సంఘాల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల.రేవంత్ రెడ్డిది బండరాయి లాంటి ప్రభుత్వం.మానవత్వం లేని ప్రభుత్వం.మనిషైతే ప్రాణం విలువ తెలుస్తుంది.భూములు అమ్మి డబ్బులు డిల్లీకి పంపిస్తున్నాడు.కేసీఆర్ లెక్కనే ఈ సీఎం చుట్టూ కూడా ల్యాండ్ మాఫియా తయారయ్యింది. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. హైడ్రా భూమాఫియాకు కొమ్ము కాస్తుంది.చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. దేనికైనా హద్దు పద్దు ఉంటుందన్నారు.గతంలో మాలాంటి ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలో మాట్లాడితే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ధర్నా చేసేవారు కొంత సంతోషపడేవారు. అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ఈ సమస్య పరిష్కరించండి అని వినతి పత్రాలు ఇచ్చేవారు.




కానీ ఇప్పుడు ధర్నాలలో అఖిలపక్ష నాయకులు మాట్లాడినా, సభలో ప్రతిపక్ష నాయకులు సమస్యలు లేవనెత్తినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదు అనడానికి సజీవ సాక్ష్యం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు. మీరు స్పందించకపోతే తెలంగాణ సమాజం తిరగబడుతుందని హెచ్చరిస్తున్నాను. ఫీజురెంబర్స్ మెంట్ బకాయిలు అనేవి కొద్ది మంది కాలేజీ యాజమాన్యాల సమస్య కాదు లక్షల మంది తల్లిదండ్రుల వేదన. ఫీజు కట్టలేదని కాలేజీలో అవమానం ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకున్న వారి దీన గాథ ఇది. మనిషి అనేటువంటి వాడికి తెలుస్తుంది ప్రాణం విలువ, బాధ అంటే ఏమిటి అని. ఈ ప్రభుత్వం మానవత్వం కోల్పోయి బండరాయి లెక్క మారింది. ఎన్నికల్లో హామీలు ఇస్తున్నప్పుడు నేను ఇన్ని డబ్బులు ఎక్కడి నుంచి తీసుకొస్తారు అని ప్రశ్నించాను.. ఆరోజు ఆయనకే తెలివి ఉందా మాకు లేదా అని దబాయించారు.హైదరాబాదులో తునక భూమి అమ్మితే వేలకోట్ల రూపాయలు వస్తాయి వచ్చిన హామీలను అమలు చేస్తానన్న వ్యక్తి రేవంత్ రెడ్డి. వచ్చి రెండు సంవత్సరాలు దాటింది.తునకలు అమ్ముకుంటున్నారు.. ప్రభుత్వంలో ఉన్నట్టుగానే ఈ ముఖ్యమంత్రి చుట్టూ కూడా ల్యాండ్ బ్రోకర్లు, ల్యాండ్ మాఫియా తయారయ్యారు.ఎల్లమ్మబండలో ఉన్న ప్రభుత్వ భూమి ప్రైవేట్ భూమి అని సుప్రీంకోర్టులో నెగ్గింది అంటేనే వారితో ఈ ప్రభుత్వం ఎంతగా కొల్యూడ్ అయిందో అర్థమవుతుంది. దాని విలువ 7వేల కోట్లు.ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చేది 9 వేల కోట్లు.. ఎల్లమ్మ బండ భూమి అమ్మితే వచ్చేది 7వేల కోట్లు. నిజంగా ముఖ్యమంత్రి దమ్ముంటే ప్రజల పట్ల ప్రేమ ఉంటే నిజంగా సమస్యలు పరిష్కరించాలని ఉంటే ఎందుకు ఈ భూమిని బ్రోకర్లకు కట్టబెడుతున్నాడో సమాధానం చెప్పాలని ఈటెల డిమాండ్ చేసారు..

## బఫర్ జోన్ పేరుతో ఇండ్ల తొలగింపును ఆపాలి
## సీపీఐ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్



హైదరాబాద్ ఫిబ్రవరి 24 : మూసి సుందరీకరణలో భాగంగా బఫర్ జోన్ పేరుతో పేదల ఇండ్లను కూల్చాడ నీ తక్షణమే నిలిపి వేయాలని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్నీ డిమాండ్ చేశారు ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ' మూసి నది మురికి కూపంగా మారిన నేపద్యంలో ప్రక్షాళన, నిజమైన నిజమైన పునర్జీవం జరగాలని హైదరాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు,కానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చూస్తుంటే ప్రక్షాళన కంటే సుందరీకరణ,రియల్ ఎస్టేట్,టూరిజం వ్యాపారికరనే కె ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం అవుతున్నది అని మూసి నదికి ఇరు వైపుల 50 మీటర్లు వరకు " బఫర్ జోన్" పేరుతో దశద్బులుగా నివసిస్తున్న ప్రజల ఇండ్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధపడటం అన్యాయమైనది , ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకున్న ఇండ్లను ఇపుడు అక్రమంగా ఎలా ప్రకటిస్తారు? బఫర్ జోన్ లో ఉంటే గతంలో అనుమతులు ఎలా ఇచ్చారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఏక పక్షంగా కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం అని పేర్కొన్నారు, మూసి నది వరదలతో ఏనాడు మునిగి పోనీ బస్తీలు,కాలనీలను ఈ పుడు తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది? గరిష్ట నది ప్రవాహ మట్టం వివరాలను ఎందుకు ప్రజలకు వెల్లడించడం లేదు? అని నిలదీశారు" గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' రీ వర్ ఫ్రోంట్ డెవలప్మెంట్" పేర్లతో పేద ప్రజల ను నిరస్రేయుల్ని చేసి, ఆ భూములను ,టూరిజం,ప్రవేట్ ప్రాజెక్టు లకు కట్ట బట్టే ప్రయత్నని విరమించుకోవాలని డిమాండ్ చేశారు, గుజరాత్ లోని సబర్మతి నది అభివృధి నమూనతో వేలాది పేదలను అక్కడ నుండి తరిమేసి నారు,అక్కడి పరిస్థితి హైదరాబాద్ ప్రజల కు రాబోతున్నది కావున రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెన్నకి తీసుకోవాలని డిమాండ్ చేశారు ,ఆ ప్రాజెక్ట్ డీ పి ఆర్ , ఎమ్ ఎఫ్ ఎల్ వివరాలను బహిర్గతం చెయ్యాలని కోరారు మూసి నది పరివాహక ప్రజల శాశ్వత పరిష్కారం తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో మూసి బాదితుల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు

## అధికారులు నిర్లక్ష్య వైఖరిని మార్చుకోవాలి...
## వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప

తుగ్గలి: : మండల వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అధికారులందరూ నిర్లక్ష్య వైఖరిని మార్చుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప తెలియజేశారు.మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు నీటిని అందించాలని ఆయన అధికారులకు తెలియజేశారు. అధికారులందరూ గ్రామ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,అభివృద్ధి పనులలో భాగంగా వచ్చిన నిధులను కూడా అధికారులు నిలబెడుతున్నారని ఆయన సభాముఖంగా తెలియజేశారు. ప్రజాప్రతినిధుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి మారాలని ఆయన తెలియజేశారు.దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ వైస్ ఎంపీపీ తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామాంజినమ్మ,జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి,తహసిల్దార్ రవి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ విజయం లో అధర్మ పాలనశ్రీనివాస్ గౌడ్ రాజకీయ సామాజిక విశ్లేషకులు జర్నలిస్టు.



హైదరాబాద్ ఫిబ్రవరి 24; శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్టు. మహా భారతం లో ధర్మ రాజు,, శకుడు జూదాం ఆడుతారు ఆ జూదములో ఆదే పాచికలు శకుని తండ్రి అస్థికలతో తయారు చేసుకుంటారు. శకుడి మనస్సులో తండ్రిని తలుచుకొని పాచికలు వేస్తే అనుకూలంగా పడుతావి.ఆటలో భాగంగా ఓడినోళ్లు అరణ్యవాసం చేయాలి. ఇది శకుని కుట్ర జూదం ఒప్పంద ప్రకారం అప్పుడు పంచపాండవులు రాజ్యం వదిలి అరణ్య వాసం చేస్తారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం లో అలాంటి అనైఖ్యత రాజకీయాలు నడుస్తున్నావి. ఇలాంటి రాజకీయాలకు తెరలేపింది తెలంగాణ రాష్ట్ర సమితి. ప్రస్తుత అధికార పార్టీ ఆదే దారిలో అధర్మ విజయాలకు పాల్పడుతుంది.. ఫిబ్రవరి మొదటి వారంలో 7 కార్పొరేషన్ లు, 117 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలు అధికార పార్టీ 88/స్థానాలు, ప్రధాన బీ అర్ ఎస్ పార్టీ రెండు అంకెలు, బీజేపీ సింగిల్ డిజిట్ కు పరిమిత మైంది. మిగతా 11పురపాలక సంఘాలకు హంగ్ ఏర్పడింది.వీటిలో సుమారుగా 10 పురపాలక సంఘాలు అధికార పార్టీ ఖాతాలో పడుతావి. అధికారబలం (శకుడి పాచికలు )ఎన్నికల కమిషన్ ద్వారా. ఇబ్రహీంపట్నం రూట్ సపారెట్.స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి నిర్లక్ష్యం వాళ్ళ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు. ప్రతిపక్షా పార్టీ తరపున మాజీ శాసన సభ్యులు కొడుకు (బంటి ) సింగిల్ హ్యాండ్ గా 24మంది అభ్యర్థుల్లో 14మందిని గెలిపించుకున్నారు. ఇది మల్ రెడ్డి రంగారెడ్డి నైతిక ఓటమి. కొడుకు వయస్సు ఉన్నా బంటి రాజకీయ ఎత్తు గడ కింద బొక్క బోర్లా పడ్డారు. ఐతే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను చిన్న చూపు చూసి, గ్రామ స్థాయి, మండల్ స్థాయి కార్యకర్తల తో ఎన్నికల తంతూ నిర్వహించారు. ఎన్నికల ప్రచారం కూడ జోషుతో జరుగలేదు. వచ్చినమా, పోయమా అన్నట్లుగా సీనియర్ నాయకులు ప్రచారంలో షో చేశారే తప్పా, అభ్యర్థులు గెలిపించలేనే పట్టుదలతో ప్రచారం చేయలేదు. కొందరు సీనియర్లు పనులపేరుతో తప్పించుకొని తిరిగారు, అందుకే ఇబ్రహీంపట్నం మున్సిపాల్టీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్ కు పరిమిత మైంది. ఈ ఫలితాలు మల్ రెడ్డ్ రంగారెడ్డి అహంకారాని కి నిదర్శనం.

## కల్తీ పాల విక్రయం పై ప్రభుత్వం తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలి
## ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధం రెడ్డి శివశంకర్ రెడ్డి డిమాండ్



అమరావతి ఫిబ్రవరి 24 ;ఆంధ్రప్రదేశ్ లో లో పాల ఉత్పత్తుల్లో పెరుగుతున్న కల్తీ ఘటనలు ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధం రెడ్డి శివశంకర్ రెడ్డి తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను సాధారణంగా చూడలేమని, ఇది ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత సున్నితమైన ప్రజా ఆరోగ్య సంక్షోభమని స్టేట్ ప్రెసిడెంట్ సిద్ధం రెడ్డి శివశంకర్ రెడ్డి స్పష్టం చేశారు.కల్తీ పాలు మార్కెట్లో నిర్బంధం లేకుండా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ వ్యవహారంలో ప్రభావశీల వర్గాల ప్రయోజనాలు ఉన్నాయేమో అనే అనుమానం ప్రజల్లో సహజంగానే పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ సిద్ధం రెడ్డి శివశంకర్ రెడ్డి హెచ్చరించారు. రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలు లేదా కార్పొరేట్ పాల ఉత్పత్తిదారులతో సంబందాలు ఉన్నాయేమో అన్న సందేహం కలగకుండా ప్రభుత్వం పారదర్శకంగా, కట్టుదిట్టంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ప్రారంభించాలని, కల్తీ పాల తయారీ, నిల్వ, విక్రయంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, బాధ్యులపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఫాస్ట్రాక్ విచారణలు చేపట్టాలని, పాల సరఫరా గొలుసులో ఆధునిక నాణ్యత తనిఖీ వ్యవస్థను అమలు చేయాలిని, వ్యవసాయం మరియు పాడి పరిశ్రమ అభివృద్ధికి రైతులకు లాభదాయక విధానాలు ప్రకటించి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రజల ఆరోగ్యంపై రాజీ పడే పరిస్థితి అసలు సహించబోదని, ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకుని కట్టుదిట్టమైన చర్యలు ప్రకటించి అమలు ప్రారంభించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని సిద్ధం రెడ్డి శివశంకర్ రెడ్డి హెచ్చరించారు.

## ఫీజులు ఇస్తావా.. గద్దె దిగుతవా.. సీఎం తేల్చుకోవాలి

**ఫీజుల ఇవ్వని ప్రభుత్వం, ఐదువేల కోట్లతో గాంధీ విగ్రహం పెడతామనడం సిగ్గుచేటు**
**అప్పులు బడుగులపై రుద్ది....ఆదాయం బడా కాంట్రాక్టర్లకు దోచిపెడతరా ఇదెక్కడి న్యాయం**
**ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చాలని ప్రభుత్వం కుట్ర చేస్తుంది**
**వారం రోజుల్లో ఫీజుల బకాయిలు విడుదల చేయకపోతే అసెంబ్లీనీ ముట్టడిస్తాం**
**గత రెండు సంవత్సరాల రాష్ట్ర బడ్జెట్ ఖర్చులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి**
**అఖిలపక్ష పార్టీలు విద్యార్థి మేధావుల సమావేశంలో నేతల వెల్లడి**




హైదరాబాద్ ఫిబ్రవరి 24 కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముచ్చటగా మూడవసారి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న గత ఐదు సంవత్సరాలుగా ఉన్న 7వేల కోట్ల ఫీజుల బకాయిలు మాత్రం విడుదల చేయకుండా పేద విద్యార్థుల ఉసురు తీసుకుంటుందని అఖిలపక్ష పార్టీల నేతలు విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకపడ్డారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థుల కన్నీటి చదువులు అనే అంశంపై అఖిలపక్ష పార్టీలు విద్యార్థి సంఘాలు మేధావులు బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల విస్తృతస్థాయి సమావేశం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ అధ్యక్షత వహించగా జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ సమన్వయం చేశారు.సమావేశంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, టిఆర్ఎస్ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ విటల్, ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, తదితరులు హాజరయ్యారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యాపై పెట్టిన పెట్టుబడిని పెట్టుబడి కోణంలో చూడకుండా మానవ వనరుల అభివృద్ధిగా చూడాలన్నారు, ముఖ్యంగా బడుగుల విద్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదని తక్షణమే పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజుల బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు..బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చలనం లేని గాంధీ విగ్రహానికి 5 వేల కోట్లు ఖర్చు పెడతామని చెబుతున్న ప్రభుత్వం, 22 లక్షల మంది పేద విద్యార్థులు ఫీజుల రియంబర్స్మెంట్ రాక ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వానికి కనికరం లేదని గాంధీ విగ్రహానికి అయ్యే ఖర్చు ఫీజుల రియంబర్స్మెంట్కు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఫీజుల రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామంటే బీసీ సమాజ ఒప్పుకోదని ఆయన తెలిపారు దేశంలో ఒకవైపు ఏఐ జాతీయ సెమినార్ జరుగుతుంటే ఇంకొక వైపు ఫీజులు చెల్లించలేక పేద విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం సర్కార్ కు సిగ్గుచేటని, గత రెండు సంవత్సరాల రాష్ట్ర బడ్జెట్ లో పేదలకు ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో , బడా కాంట్రాక్టర్లకు ఎన్ని నిధులు విడుదల చేశారు శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి జేఎసి వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ , ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు హేమ సబీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ గారు, రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర , మహిళా సంఘం అధ్యక్షురాలు మని మంజరి గబీసీ ఉద్యోగుల సంఘం చంద్రశేఖర్ గౌడ్ , ప్రొఫెసర్ చలమల వెంకటేశ్వర్ గారు, బీసీ జేఏసీ జాజుల లింగం,టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్,పీడీఎస్ యు జనరల్ సెక్రెటరీ రాజేష్ టిఆర్ఎస్వి జనరల్ సెక్రెటరీ జంగయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శివరాజ్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్, బీసీ విద్యార్థి జెఎసి చైర్మన్ బొల్లెపల్లి స్వామి, ఓ.యు జెఎసి నాయకులు విజయ్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణదేవాలయం స్థాయిలో తిరుమల...



తిరుమల, ఫిబ్రవరి 25, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటంతో పాటు, పాలనలో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తొలగించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో తిరుమలకు కూడా ప్రత్యేక చట్టం తీసుకురావాలనే ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పరిశీలిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత, పాలకమండలి నియామకాలపై అనేక వివాదాలు తలెత్తుతున్నందున టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. స్వర్ణ దేవాలయాన్ని నిర్వహిస్తున్న శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ తరహాలో టీటీడీకి పూర్తి స్వయం ప్రతిపత్తిని కల్పించే చట్టం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల ప్రభుత్వాలు మారినా ఆలయ పవిత్రతకు, సంప్రదాయాలకు విఘాతం కలగకుండా ఉంటుంది. పంజాబ్‌లోని సిక్కుల పవిత్ర క్షేత్రమైన స్వర్ణ దేవాలయం నిర్వహణను 1925 నాటి సిక్కు గురుద్వారా చట్టం ద్వారా పర్యవేక్షిస్తారు. ఈ చట్టం ప్రకారం, గురుద్వారాల నిర్వహణ బాధ్యతను రాజకీయ నాయకుల చేతుల్లో కాకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన సిక్కు ప్రతినిధుల చేతుల్లో ఉంచుతారు. ఈ కమిటీకి సంబంధించి ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో జరుగుతాయి. కమిటీ సభ్యులు కేవలం మతపరమైన అంశాలు, సామాజిక సేవ, ఆధ్యాత్మిక అభివృద్ధిపైనే దృష్టి సారిస్తారు. ప్రస్తుత టీటీడీ చట్టం ప్రకారం, పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమిస్తోంది. దీనివల్ల అధికార పార్టీకి చెందిన నాయకులు, వ్యాపారవేత్తలు బోర్డులో చోటు సంపాదిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కానీ స్వర్ణ దేవాలయ తరహా చట్టం అమలులోకి వస్తే, టీటీడీ బోర్డు సభ్యులు ఎన్నికల ద్వారా లేదా నిర్ణీత అర్హతలు ఉన్న ఆధ్యాత్మిక వేత్తల ద్వారా ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల రాజకీయ ఒత్తిళ్లకు తావుండదు. పారదర్శకత పెరుగుతుంది. స్వర్ణ దేవాలయ కమిటీ తన నిధులను కేవలం విద్య, వైద్యం, మత ప్రచారానికి మాత్రమే ఉపయోగిస్తుంది. నిధుల వ్యయంపై కఠినమైన ఆడిటింగ్ ఉంటుంది. తిరుమలలో కూడా భక్తులు సమర్పించే కానుకలు ఇతర ప్రభుత్వ అవసరాలకు కాకుండా, కేవలం ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు , సనాతన ధర్మ ప్రచారానికే వాడేలా కఠిన నిబంధనలు ఈ కొత్త చట్టంలో చేర్చే అవకాశం ఉంది. ఇది టీటీడీ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేస్తుంది. స్వర్ణ దేవాలయ చట్టం ఏపీలో అమలు చేయడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ప్రభుత్వం న్యాయ నిపుణులు , ఆధ్యాత్మికవేత్తలతో కూడిన కమిటీని నియమించే ఆలోచనలో ఉంది. వివిధ రాష్ట్రాల్లోని ప్రధాన ఆలయాల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసిన తర్వాత, ఏపీ కేబినెట్ దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుంది. దేవాలయం పట్ల అచంచలమైన భక్తి, నిబద్ధత ఉన్నవారే బోర్డులో ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కేవలం పరిపాలన మార్పులకే పరిమితం కాకుండా, లడ్డూ తయారీలో వాడే ముడి పదార్థాల సేకరణ నుండి దర్శనం వరకు ప్రతి స్థాయిలోనూ ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం ఆచరణలోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాలకు తిరుమల ఒక ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# కంటి మీద కునుకు లేకుండా భారతీ సిమెంట్స్

కడప, ఫిబ్రవరి 24, కడప జిల్లా కమలాపురం ప్రాంతంలో విస్తరించిన భారతి సిమెంట్స్ కర్మాగారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. భూములిచ్చిన రైతులకు కనీస న్యాయం చేయలేదని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఇక్కడి ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను గాలికొదిలేసి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కంపెనీ కేవలం లాభార్జనే ధ్యేయంగా సాగుతూ స్థానిక వనరులను కొల్లగొడుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారతి సిమెంట్స్ ఏర్పాటు సమయంలో సుమారు 2,000 ఎకరాలకు పైగా భూమిని రైతుల నుంచి సేకరించినట్లు రికార్డులు చెబుతున్నాయి. అప్పట్లో ఎకరాకు కేవలం కొన్ని వేల రూపాయలు మాత్రమే చెల్లించి అతి తక్కువ ధరకు రైతుల నోళ్లు కొట్టారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ అండదండలతో సాగించిన ఈ భూసేకరణలో బాధితులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు. అటు రైతులు భూమిని కోల్పోయి ఇటు కంపెనీలో ఉపాధి దొరక్క అగమ్యగోచర స్థితిలో ఉన్నారు. అభివృద్ధి పేరుతో జరిగిన ఈ భూ దోపిడీపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ పెరుగుతోంది. భారతి సిమెంట్స్ సంస్థకు సుమారు 528 హెక్టార్ల సుమారు 1,300 ఎకరాలు మేర సున్నపురాయి గనుల లీజులు కేటాయించారు. అయితే ఈ లీజుల అన్నీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమంగా రాయించుకున్నారు. అక్రమ మార్గాల్లో అనుమతులు పొందారని ఎన్నో ఏళ్లుగా న్యాయ పోరాటాలు సాగుతున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో అడ్డగోలుగా పొందిన ఈ లీజులను రద్దు చేసేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మైనింగ్ కార్యకలాపాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది. ఈ కంపెనీలో ఫ్రెంచ్ సంస్థ అయిన వికాట్ 51 శాతం వాటాలను కొనుగోలు చేసి 15 ఏళ్లు గడిచినా వారి ప్రతినిధులు ఎక్కడా కనిపించకపోవడం ఒక పెద్ద మిస్టరీగా మారింది. రికార్డుల్లో వికాట్ మెజారిటీ వాటాదారుగా ఉన్నప్పటికీ నిర్వహణ అంతా జగన్ కుటుంబ సభ్యుల చేతుల్లోనే ఉండటం గమనార్హం. వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిన విదేశీ సంస్థ నిర్ణయాల్లో ఎందుకు జోక్యం చేసుకోవడం లేదనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ పెట్టుబడుల వెనుక ఉన్న లోగుట్టును విచారణ సంస్థలు లోతుగా పరిశీలించి గుట్టు తేల్చాల్సి ఉన్నా.. ఇంకా విచారణ సాగుతూనే ఉంది. భారతి సిమెంట్స్ ఏటా సుమారు 5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో వందల కోట్ల రూపాయల నికర లాభాలను గడిస్తోంది. కేవలం సిమెంట్ అమ్మకాల ద్వారానే కాకుండా ప్రభుత్వ కాంట్రాక్టుల సరఫరా ద్వారా ఈ సంస్థ భారీగా లబ్ధి పొందింది. ఇంత లాభం వస్తున్నా పర్యావరణ పరిరక్షణ కోసం పైసా ఖర్చు చేయడం లేదనేది స్థానికుల ప్రధాన ఫిర్యాదు. కర్మాగారం నుంచి వెలువడే దుమ్ము, వ్యర్థాల వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయి. ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. బాధ్యతాయుతమైన కార్పొరేట్ సంస్థగా వ్యవహరించడంలో భారతి సిమెంట్స్ పూర్తిగా విఫలమైందనేది బహిరంగ సత్యం. జగన్ కుటుంబంపై అందుకే కడపలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్స్

విజయవాడ ఫిబ్రవరి 24, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీలు , మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అయితే బీసీ రిజర్వేషన్ల ఖరారు ఈ ప్రక్రియలో అత్యంత కీలకంగా మారింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఒక స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బీసీల సామాజిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనం చేస్తోంది. నివేదిక సమర్పించడానికి 45 రోజుల సమయం ఉండటంతో మార్చి చివరి వారం వరకు ఈ ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు విద్యార్థులకు వార్షిక పరీక్షలు, బోర్డు పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. సాధారణంగా ఎన్నికల సమయంలో పాఠశాల భవనాలను పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగిస్తారు. అలాగే ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గొనవలసి ఉంటుంది. దీనివల్ల విద్యార్థుల విద్యాసంవత్సరం దెబ్బతినకూడదని ప్రభుత్వం భావిస్తోంది. పరీక్షల షెడ్యూల్‌కు ఆటంకం కలగకుండా ఉండేలా ఎన్నికల ప్రక్రియను వేసవి సెలవులకు మళ్లించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం వార్డుల వారీగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయనుంది. దీనివల్ల గతంలో ఉన్న రిజర్వేషన్ల గణాంకాల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. బీసీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా పదవుల కేటాయింపు జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ గణన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లెక్కలు తేలిన తర్వాతే రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడానికి మార్గం సుగమం అవుతుంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామకంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం ఎస్‌ఈసీగా ఉన్న నీలం సహాని పదవీకాలం త్వరలో ముగియనుండటంతో ఆ స్థానంలో ఎవరిని నియమిస్తారనే చర్చ మొదలైంది. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అనుభవజ్ఞుడైన అధికారిని నియమించడం ద్వారా ఎన్నికలను పారదర్శక పద్ధతిలో నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. పరీక్షల ముగింపు మరియు రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే మే నెలలో నోటిఫికేషన్ వెలువడే సూచనలు ఉన్నాయి. మే చివరి వారం లేదా జూన్ మొదటి వారంలో పోలింగ్ నిర్వహించేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. వేసవి సెలవుల సమయంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ యంత్రాంగానికి కూడా సౌకర్యంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. త్వరలోనే ఈ అంశంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# జార్ఖండ్ లో విమాన ప్రమాదం

రాయిపూర్ టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఎయిర్ అంబులెన్స్ విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరి సిబ్బంది తో సహా ఏడుగురు మృతి చెందారు. ప్రమాదానికి గురైంది రెడ్ బర్డ్ ఎయిర్వేస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన బీచ్ క్రాఫ్ట్ సి 90 విమానం గా గుర్తించారు. సాయంత్రం 7:11 నిమిషాలకు రాంచీ నుంచి ఢిల్లీ విమానం బయలుదేరింది. టేకాఫ్ అయిన తర్వాత కోల్కతా కమ్యూనికేషన్ సెంటర్ తో ఎయిర్ అంబులెన్స్ సిబ్బంది మాట్లాడారు. వాతావరణ కారణాల వల్ల దిశను మార్చాలని కోరారు. 7:34 నిమిషాలకు కమ్యూనికేషన్ సెంటర్ తో సంబంధం తెగిపోయింది.

# కాంగ్రెస్ ను టార్గెట్ చేసిన జగన్



కడప, ఫిబ్రవరి 24, అంతర్జాతీయ వేదికగా జరిగిన ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చేపట్టిన నిరసనలను జగన్ విమర్శించడం వివాదాస్పదమయింది. ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు భారత్ ప్రతిష్టను మసకబార్చేలా యూత్ కాంగ్రెస్ నేతలు ప్రవర్తించడం అక్షేపణీయమని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. రాజకీయ విభేదాలు ఏవైనా ఉండవచ్చు కానీ, అంతర్జాతీయ వేదికలపై దేశం ఐక్యంగా కనిపించాలని, భారత్‌ను ప్రపంచం ముందు చులకన చేయడం ఆమోదయోగ్యం కాదని వైసీపీ స్పష్టం చేసింది. జగన్ చేసిన ట్వీట్ పై యూత్ కాంగ్రెస్ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా ఘాటు విమర్శలు చేసింది. మీ తండ్రి, మా గర్వించదగ్గ నాయకుడు దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి గారు తన జీవితమంతా మతతత్వ, విభజన , రాజీ పడే శక్తులకు వ్యతిరేకంగా పోరాడారని, ప్రస్తుతం మీరు సిబిఐ, ఈడి కేసులను ఎదుర్కొంటున్న విషయం మాకు తెలుసని, అయితే కనీసం మీ తండ్రి ఆశయాలను, ఆయన వారసత్వాన్ని ఇలా బహిరంగంగా దిగజార్చవద్దని ఈ సందర్భంగా కాంగ్రెస్ పేర్కొంది. ఈ ట్వీట్ పై అంబటి రాంబాబు స్పందించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వారసత్వం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు, ఆయన మరణం తర్వాత ఆ కుటుంబాన్ని ఎంతగా వేధించారో దేశమంతా చూసిందని అన్నారు. వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్ లో చేర్చి, ఆయన మరణానంతరం గౌరవాన్ని తగ్గించేలా ప్రవర్తించింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. తమ రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తూ ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రాజకీయ సమీకరణాలతో సంబంధం లేకుండా, జాతీయ ప్రయోజనాల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ స్పష్టమైన వైఖరితో ఉందని అంబటి చెప్పారు. రాష్ట్రపతి ఎన్నికలు, పార్లమెంట్‌లో కీలక బిల్లుల విషయంలో తమ పార్టీ దేశ హితానికే మొగ్గు చూపిందని, సంకుచిత రాజకీయాల కోసం స్టాండ్ మార్చుకోలేదని స్పష్టం చేసింది.

# వైసీపీ కోసం పాకులాట

విజయవాడ, ఫిబ్రవరి 24, తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఇప్పుడు వింత ధోరణి కనిపిస్తోంది. తెలంగాణలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం, తమ సొంత పార్టీ ప్రయోజనాల కంటే పొరుగు రాష్ట్రంలోని వైసీపీ కోసం ఓవర్ టైమ్ పనిచేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఏ పార్టీ సోషల్ మీడియా విభాగామైనా తమ నాయకుడిని ప్రమోట్ చేసుకోవడం లేదా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంపై దృష్టి పెడుతుంది.

కానీ, బీఆర్ఎస్ డిజిటల్ సైన్యం మాత్రం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ లక్ష్యంగా సోషల్ మీడియాలో భారీ యుద్ధమే చేస్తోంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు తమ పోస్టింగ్స్‌లో ఎక్కువ శాతం ఏపీ రాజకీయాలకే కేటాయిస్తున్నారు. టీడీపీ నాయకులపై విమర్శలు చేయడం, వైసీపీ వాదనను గట్టిగా వినిపించడం వీరి ప్రధాన అజెండాగా కనిపిస్తోంది. తిరుమల లడ్డూ వ్యవహారం కావచ్చు లేదా ఇతర రాజకీయ అంశాలు కావచ్చు, వైసీపీ డిఫెన్స్‌లో ఉన్న ప్రతిసారీ బీఆర్ఎస్ అనుకూల హ్యాండిల్స్ ఆ పార్టీకి అండగా నిలబడుతున్నాయి. ఈ క్రమంలో టీడీపీ మద్దతుదారులతో నిరంతరం వివాదాలకు దిగుతూ, ఏపీ రాజకీయాల్లో వేలు పెడుతున్నారన్న విమర్శలను ఎదుర్కొంటున్నారు. వైసీపీకి మద్దతు ఇచ్చే క్రమంలో బీఆర్ఎస్ తన సొంత అస్తిత్వాన్ని పక్కన పెడుతోంది. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై చేయాల్సిన పోరాటం కంటే, ఏపీలో టీడీపీని అడ్డుకోవడమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రచారం వల్ల బీఆర్ఎస్ పార్టీకి ఒరిగేదేమీ లేదని క్షేత్రస్థాయి కార్యకర్తలు భావిస్తున్నారు. పార్టీ ప్రధాన వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన సమయంలో, ఇతర పార్టీల తరపున బ్యాటింగ్ చేయడం వల్ల కేడర్‌లో అయోమయం నెలకొంటోంది. తెలంగాణ నుంచి అందుతున్న ఈ సోషల్ మీడియా మద్దతు వైసీపీకి ఎంతవరకు ఉపయోగపడుతుందనేది ప్రశ్నార్థకమే. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ రాష్ట్ర సమస్యలపై స్పందించేటప్పుడు పక్క రాష్ట్ర పార్టీల జోక్యాన్ని ఎంతవరకు స్వాగతిస్తారనేది ఆలోచించాల్సిన విషయం. పైగా, ఈ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నాయన్న ప్రచారం వల్ల రెండు పార్టీలు ఒక్కటే అనే ముద్ర పడే ప్రమాదం ఉంది. ఇది ఇటు ఏపీలో వైసీపీకి, అటు తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా ప్రతికూల ఫలితాలను ఇచ్చే అవకాశం లేకపోలేదు. బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం ఈ సోషల్ మీడియా ధోరణిని గమనిస్తోందో లేదో కానీ, నెటిజన్లు మాత్రం దీనిపై సెటైర్లు వేస్తున్నారు.

తెలంగాణ గడ్డపై తమ గళాన్ని వినిపించడంలో వెనుకబడి, ఏపీ రాజకీయాల్లో తలదూర్చడం వల్ల పార్టీ గ్రాఫ్ తగ్గుతోందని విశ్లేషణలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే లైకులు, షేర్లు ఓట్లుగా మారవు అన్న కనీస సత్యాన్ని విస్మరించి, కేవలం ఎదుటి పక్షంపై విద్వేషాన్ని వెదజల్లడమే పనిగా పెట్టుకోవడం వల్ల పార్టీ విశ్వసనీయత దెబ్బతినే అవకాశం ఉంది.

# 15 వేల మందికి పదవులు...

కర్నూలు, ఫిబ్రవరి 24, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గట్టి వ్యూహంతోనే ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తేనే ఆ పార్టీకి భవిష్యత్. లేకుంటే ప్రమాదంలో పడినట్టే. అందుకే ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు జగన్మోహన్ రెడ్డి. వారంలో మూడు రోజులపాటు తాడేపల్లి నివాసంలో గడుపుతున్నారు. నాలుగు రోజులపాటు బెంగళూరులోని ఎలాహంక ప్యాలెస్ లో ఉంటున్నారు. అయితే పక్కా రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేయడం పైనే పూర్తిగా దృష్టిపెట్టారు. ముఖ్యంగా బూత్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి నియోజకవర్గంలో 15వేల మందికి పార్టీ అనుబంధ సంఘాల్లో పదవులు ఇస్తుండడం విశేషం. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాలు విచిత్రంగా ఉన్నాయి. నియోజకవర్గంలో ప్రతి నాయకుడికి.. ప్రతి కార్యకర్తకి ఈ అనుబంధ సంఘాల్లో పదవులు దక్కుతున్నాయి. విచిత్రం ఏంటంటే అసలు తమకు పదవులు వచ్చాయన్న విషయం చాలామందికి తెలియదు. 2012లో పార్టీ ఆవిర్భవించింది. ఒకసారి అధికారంలోకి వచ్చింది. రెండుసార్లు ఓడిపోయింది. అయితే 2024 ఎన్నికల్లో ఓటమితోనే ఆ పార్టీలో మార్పు వచ్చింది. అంతకుముందు పార్టీ కార్యవర్గాలతో పాటు అనుబంధ విభాగాల్లో ఎవరికీ చోటు ఉండేది కాదు. కానీ ఇప్పుడు పార్టీలో కార్యకర్త నుంచి అధినేత వరకు అందరికీ పదవులు పని చేశారు. అలా పదవులు ఇస్తే పార్టీలో కొనసాగడమే కాకుండా పార్టీ కోసం పని చేస్తారు అన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. అయితే జనంలోకి వచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్నారు. ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. ఈ ఉగాది నాటి నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే బస్సు యాత్ర చేపట్టడం ద్వారా ప్రతి కార్యకర్తను కలవవచ్చు అన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. అయితే ఇప్పటికే పార్టీ కార్యవర్గాలను ప్రకటించారు. కొన్ని నియోజకవర్గాల్లో ఈ సంస్థాగత నిర్మాణాలు పూర్తయ్యాయి. మరి కొన్ని నియోజకవర్గాల్లో ఇంకా పెండింగ్లో ఉన్నాయి. అయితే ఉగాదికి మరో మూడు వారాలకు పైగా గడువు ఉంది. ఇంతలో వీటి నిర్మాణాలు పూర్తి చేయనున్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి పార్టీ పదవులు ఇచ్చారు. దీంతో జగన్మోహన్ రెడ్డి పర్యటన మరింత సక్సెస్ అయ్యేలా వారు చూస్తారన్నది ఆలోచన. మరి ఈ ఆలోచన ఎంతవరకు వర్కౌట్ అవుతుంది అనేది చూడాలి.

# శివారు ప్రాంతాల్లో రియల్ ఢమాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 24. గత కొన్నేళ్లుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన హైదరాబాద్ శివార్ల రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం ఊహించని మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా నగరం నుండి 50 నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, మెదక్ , వికారాబాద్ జిల్లాల పరిధిలోని వ్యవసాయ భూముల అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. గతంలో ఎకరాకు కోట్లు పలికిన ప్రాంతాల్లో కూడా ఇప్పుడు కొనుగోలుదారులు కరువవ్వడం, రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గడం జిల్లా స్థాయి విశ్లేషణల్లో స్పష్టంగా కనిపిస్తోందిపెట్టుబడిదారులు ప్రస్తుతం వేచి చూసే ధోరణి ని అవలంబించడం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మారుతున్న భూవినియోగ విధానాలు, , మూసీ రివర్ ఫ్రంట్ వంటి భారీ ప్రాజెక్టుల పునర్నిర్మాణ నిర్ణయాల కారణంగా .. ఏ భూమి ఏ జోన్‌లోకి వస్తుందో అన్న ఆందోళన ఇన్వెస్టర్లలో నెలకొంది. దీనికి తోడు పెరిగిన మార్కెట్ విలువల వల్ల రిజిస్ట్రేషన్ ఖర్చులు భారం కావడంతో, సామాన్య , మధ్యతరగతి పెట్టుబడిదారులు వెనకడుగు వేస్తున్నారు. గతంలో వెంచర్ల పేరుతో వ్యవసాయ భూములను భారీ ధరలకు విక్రయించిన రియల్టర్లు ఇప్పుడు గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నారు. నగరం చుట్టూ ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్ , ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల అలైన్‌మెంట్ విషయంలో ఇంకా స్పష్టత రాకపోవడంతో, భారీ పెట్టుబడులు పెట్టిన వారు ఆందోళన చెందుతున్నారు. కేవలం అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు మాత్రమే తక్కువ ధరకైనా భూములు అమ్ముకోవడానికి సిద్ధపడుతుండగా, కొత్తగా కొనేవారు మాత్రం భద్రత లేనిదే ముందుకు రావడం లేదుఈ స్తబ్దత మరికొన్ని నెలల పాటు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం భూసేకరణ , జోనింగ్ నిబంధనలపై పూర్తిస్థాయి స్పష్టత ఇస్తే తప్ప, శివారు ప్రాంతాల్లో మళ్లీ రియల్ జోరు పెరగడం కష్టమని తెలుస్తోంది. ప్రస్తుతానికి మాత్రం హైదరాబాద్ చుట్టూ ఉన్న వ్యవసాయ భూముల మార్కెట్ పూర్తిగా బ్రేక్ పడినట్లుగా కనిపిస్తోంది.

# ఎవడిగోల వాడిదే
# లడ్డూ అంశంలో సమాధానంలేని ప్రశ్నలెన్నో

తిరుపతి, ఫిబ్రవరి 24 తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సెగలు పుట్టిస్తోంది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటూ ఒకరిపై ఒకరు విమర్శల యుద్ధం చేసుకుంటున్నాయి. ఈ వివాదంలో అసలు నిజానిజాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ఇరు పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీ నెయ్యి సరఫరా జరిగిందంటూ టీడీపీ ఆధారాలతో సహా బయటపెట్టగా, వైఎస్సార్‌సీపీ దీనిని తీవ్రంగా ఖండిస్తోంది. జంతు కొవ్వు లేదని తమకు క్లీన్ చిట్ లభించిందంటూ సోషల్ మీడియాలో భారీగా ప్రచారం మొదలుపెట్టింది. అయితే, సరఫరా అయిన పదార్థం అసలు నెయ్యే కాదని సిట్ నివేదికలో తేలినప్పుడు క్లీన్ చిట్ అనే మాట ఎక్కడ నుంచి వచ్చిందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇలా రోజుకో కొత్త మలుపుతో ఈ వ్యవహారం రచ్చకెక్కుతోంది.వైఎస్సార్‌సీపీ తనను తాను సమర్థించుకునే క్రమంలో ఇందాపూర్ డెయిరీ ప్రస్తావనతో పాటు హెరిటేజ్ సంస్థను కూడా వివాదంలోకి లాగింది. వాస్తవానికి ఈ కల్తీ నెయ్యి సరఫరాకు, హెరిటేజ్ సంస్థకు ఎటువంటి సంబంధం లేకపోయినా, రాజకీయంగా పైచేయి సాధించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

దీనివల్ల అసలు చర్చ పక్కదారి పట్టి, సంస్థల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలే ప్రధానంగా మారుతున్నాయప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిటీపై వైఎస్సార్‌సీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో వైసీపీ తరపున టీటీడీ విషయాల్లో న్యాయపోరాటం చేసిన సుబ్రహ్మణ్యస్వామి ఏకసభ్య కమిటీకి వ్యతిరేకంగా పిటిషన్ వేశారు. కానీ అనుకూల తీర్పు రాలేదు. అటు ప్రభుత్వం మాత్రం తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదని, ఏకసభ్య కమిటీ ద్వారా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని చెబుతోంది. ఈ రాజకీయ రణరంగంలో భక్తుల ఆవేదనను అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం పూర్తిగా విస్మరించాయనే విమర్శలు వస్తున్నాయి. కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రసాదం అపవిత్రం అయిందనే బాధ భక్తుల్లో ఉంది. కానీ, నేతలు మాత్రం తమ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి, ప్రత్యర్థిని బద్నాం చేయడానికి పడుతున్న తాపత్రయం చూసి సామాన్య భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేయకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటమే అసలైన పరిష్కారం. ఆలయ పవిత్రతను కాపాడటం, నాణ్యమైన ముడి పదార్థాల సేకరణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రాజకీయ చదరంగంలో భక్తిని పావుగా వాడుకోకుండా, తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని భక్తుల డిమాండ్ గా మారింది.

### భస్మాసుర హస్తం అవుతుందా

భస్మాసుర హస్తం గురించి.. ఇట్టే తెలిసిపోతుంది. పురాణ గాథలపై అవగాహన ఉన్నవారు ఈ విషయాన్ని ఇట్టే గ్రహించగలరు. శివుడు తపస్సుతో బ్రహ్మాసురుడు ఒక వరం పొందుతాడు. తాను ఎవరి తలపై చేయి పెడితే వారు భస్మం అయ్యేలా వరం అది. చివరకు శివుడునే సంహరించాలనుకుంటాడు. కానీ మోహిని రూపంలో ఉన్న విష్ణువు అదే భస్మాసురుడిని తన చేయితోనే అంత బంధించి.. లోక కళ్యాణం పరిసమాప్తం చేస్తాడు. అయితే ఇప్పుడు అదే భస్మాసురుడి మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయం రివర్స్ అయ్యింది. చేజేతులా సుప్రీంకోర్టుకు వెళ్లి ఏపీ ప్రభుత్వానికి సహకారం అందించేలా చేసింది. సుప్రీంకోర్టులో తాజాగా ఏపీ ప్రభుత్వ చర్యలకు అనుమతులు వచ్చాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దగ్గర ఉండి ప్రభుత్వానికి అనుకూలంగా ఆదేశాలు వచ్చేలా చేసిందిటీటీడీ లడ్డుకు సంబంధించి నెయ్యి కల్తీ వ్యవహారం గత కొన్ని నెలలుగా ఏపీలో నలుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో విచారణ జరిపితే తమకు ఇబ్బందులు వస్తాయని భావించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. టీటీడీ మాజీ అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. సిబిఐ నేతృత్వంలో విచారణ జరగాలని కోరారు. అయితే దీనిపై అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. సిబిఐ నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఏడాదికి పైగా విచారణ చేపట్టిన సిట్.. తమ విచారణ నివేదికను చార్జ్ షీట్ రూపంలో కోర్టుకు సమర్పించింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. అందులో లోపాలను సైతం సరిదిద్దుకోవాలని భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐపీఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీని నియమించింది.ఏదైనా ఒక దర్యాప్తు సంస్థ ఒక అంశంపై విచారణ చేపట్టి చార్జ్ షీట్ దాఖలు చేస్తే.. చర్యలకు ఆదేశిస్తే.. అందులో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుమానంగా పరిగణించింది. అందుకే మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామిని రంగంలోకి దించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకసభ్య కమిటీని తప్పు పట్టి విమర్శలు చేసి ఉంటే కొంత వరకు వర్క్ అవుట్ అయ్యేది. ప్రజల్లో అనుమానం కలగడానికి అవకాశం కలిగేది. కానీ సుబ్రహ్మణ్యస్వామి ద్వారా ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తీర్పు అనుకూలంగా వస్తే మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని చూసింది.

ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ కరెక్ట్ అని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చేలా చేయడంలో వైసిపి విజయవంతం అయింది.

దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్ని దారులు మూసుకుపోయాయి. ఏక సభ్య కమిటీ ఇచ్చిన నివేదికలు ఫైనల్ కానున్నాయి. అందులో ప్రతికూల అంశాలు వచ్చిన నోరు తెరిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశమే లేదు. ఇది ముమ్మాటికి ఆ పార్టీకి భస్మాసుర హస్తమే..

# గ్రేటర్ కోసం భారీ వ్యూహం...

హైదరాబాద్ ఫిబ్రవరి 24 తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 1500కు పైగా వార్డులను కైవసం చేసుకుంది. 90 శాతానికి పైగా మున్సిపాలిటీలలో అధికార పార్టీ జెండా ఎగురవేయగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కేవలం 772 వార్డులకే పరిమితమైంది. పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ పథకాలు, రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు నమ్మకం ఉంచారని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని ఆ పార్టీ నేతలు అంటున్నారు. అందుకే హైదరాబాద్ లో కొత్తగా ఏర్పాటు చేసిన మూడు కార్పొరేషన్లలో గెలవడానికి ప్లాన్ చేసుకుంటున్నారు. దశాబ్ద కాలంగా పట్టణ ఓటర్లపై తిరుగులేని పట్టున్న బీఆర్ఎస్ ఈసారి భారీగా నష్టపోయింది. 90 శాతం మున్సిపల్ కౌన్సిళ్లపై నియంత్రణ కోల్పోవడం ఆ పార్టీకి పెద్ద దెబ్బ. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల కంటే, ప్రస్తుత ప్రభుత్వ గ్యారంటీ లకే ప్రజలు ఆకర్షితులయ్యారని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, అల్ప ఆదాయ వర్గాలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదకరంగా మారింది. పార్టీ అంతర్గత విభేదాలు, బలమైన క్షేత్రస్థాయి సమన్వయం లోపించడం కూడా ఈ ఓటమికి కారణాలుగా కనిపిస్తున్నాయి.మున్సిపల్ ఫలితాల ఊపుతో రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు జీహెచ్ఎంసీపై దృష్టి సారించింది. 2026 చివరలో లేదా 2027 ప్రారంభంలో జరగనున్న గ్రేటర్ ఎన్నికల కోసం ప్రభుత్వం భారీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగానే జీహెచ్ఎంసీ పరిధిని ప్రస్తుతం ఉన్న 650 చదరపు కిలోమీటర్ల నుండి 2000 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించే ప్రతిపాదన తెచ్చింది. చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలను గ్రేటర్ లో విలీనం చేయడం ద్వారా ఓటర్ల సంఖ్యను పెంచి, మేయర్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. జీహెచ్ఎంసీని మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి విభజించారు.

గతంలో వైఎస్ఆర్ అనుసరించిన ఫార్ములాను రేవంత్ అమలు చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాబోయే మూడు కార్పొరేషన్ల ఎన్నికల లోపు నగర రూపురేఖలు మార్చాలని ప్రభుత్వం సంకల్పించింది. మూసి నది పునరుజ్జీవనం, మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూ.2,787 కోట్ల కేటాయింపు, బంజారాహిల్స్ నుండి శిల్పా లేఅవుట్ వరకు కొత్త రహదారి నిర్మాణం వంటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది. ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా విశ్వనగరం క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ యోచిస్తోంది.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా నగర ఓటర్ల మనసు గెలవాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది.ప్రస్తుత ఫలితాల నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ దూకుడును అడ్డుకోవడానికి బలమైన నాయకత్వం, స్థానిక అజెండాతో ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ తన పాత కోటను కాపాడుకోవడానికి నగర వాసుల్లో మళ్ళీ నమ్మకం కలిగించాల్సి ఉంది. ఈ త్రిముఖ పోరులో రేవంత్ రెడ్డి సర్కార్ వేస్తున్న ముందడుగులు విపక్షాలకు మున్ముందు గడ్డు కాలం మిగిల్చేలా ఉన్నాయి.

# గులాబీ మౌనం...

హైదరాబాద్, ఫిబ్రవరి 24. తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ప్రస్తుతం ఆసక్తికరమైన మలుపు తిరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరాటాలు ప్రజాక్షేత్రంలో హోరెత్తుతుంటే, ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం పాటిస్తోందనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ప్రధాన పోటీ తమ మధ్యే అన్నట్లుగా కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు వీధి పోరాటాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. కామారెడ్డిలో మొదలైన నిరసన జ్వాలలు క్రమంగా రాష్ట్రమంతటా విస్తరించడం చూస్తుంటే.. ప్రజల్లో ఇతర ప్రత్యామ్నాయం లేదనే భావన కలిగించడం ఈ రెండు పార్టీల ఉమ్మడి ఎత్తుగడగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయి సమస్యలపై ఈ రెండు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ వార్తల్లో నిలుస్తుండటంతో రాజకీయం అంతా వారి చుట్టూనే తిరుగుతోంది.మరోవైపు బీఆర్ఎస్ అధినాయకత్వం ప్రస్తుతానికి కొంత వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నా, అది ముందస్తు వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీజేపీ వైపు మళ్లకుండా ఉండేందుకు, అధికార పక్షం వైఫల్యాలను ఎండగట్టే సరైన సమయం కోసం వేచి చూసే ధోరణిని గులాబీ దళం అనుసరిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మళ్ళీ రేసులోకి రావాలని ప్లాన్ చేస్తోంది.కేవలం మౌనంగా ఉంటే ఇతర పార్టీల దూకుడు పెరిగి తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిని అధిగమించేందుకు త్వరలోనే పార్టీ అధిష్టానం నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభలు, పాదయాత్రలు లేదా ఇతర ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసే అవకాశం ఉంది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్యాడర్‌ను ఉత్తేజితం చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు కొంత హెచ్చరికగా మారాయి. కాంగ్రెస్ తన పట్టును నిరూపించుకోగా, బీజేపీ కొన్ని పట్టణ ప్రాంతాల్లో పుంజుకుంది. ఈ ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓటర్ల నాడిని పట్టుకోవడంలో ఎక్కడ విఫలమయ్యామనే అంశంపై ఇప్పటికే అంతర్గత సమీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక నేతలను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లడమే తదుపరి లక్ష్యంగా కనిపిస్తోంది

.బీఆర్ఎస్ మళ్లీ తన ప్రాభవాన్ని చాటుకోవాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, నిర్మాణాత్మక పోరాటాలు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాల అంశంపై మరోసారి గళం విప్పడం ద్వారా తెలంగాణ అస్తిత్వ కార్డును వాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ వైఫల్యాలను, బీజేపీ రాజకీయాలను ఒకేసారి టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షించే పార్టీ అనే నినాదంతో ముందుకు వెళ్తేనే తిరిగి ఆ రెండు పార్టీలకు ధీటైన పోటీ ఇచ్చే అవకాశం ఉంటుంది.

# కోటి కాల్పుల కేసులో నిందితులు అరెస్టు

హైదరాబాద్ సుల్తాన్ బజార్ పీఎస్ పరిధిలోని కోటి ఎస్బీఐ ఏటీఎంలో కాల్పుల కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఉపయోగించిన తుపాకీ స్వాధీనం చేసుకున్నారు. జనవరి 31 న నిందితులు కాల్పులు జరిపిన ఘటనలో వ్యాపారి మృతి చెందాడు. నిందితులు పోలీసులు హర్యానాలో పట్టుకున్నారు.

## కుమ్మెర ఘటనను ఖండించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై జరిగిన దాడిని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు.
మంత్రి మాట్లాడుతూ కులాలు మతాలు ప్రస్తావన లేకుండా పైశాచిక సంఘటన ఏదైనా ఖండించాల్సిందే.చిన్న వర్గానికి సంబంధించిన వారిపై జరిగిన దాడి లో చిన్న పాప మృతి బాధాకరం. పాప మృతికి కారణమైన వారు శిక్షార్హులు. ఏ రాజకీయ పార్టీ అయినా , ఏ కులమైన , ఏ మతమైన , ఏ ప్రాంతమైన కఠినచర్యలు తీసుకోవాలని డీజీపీ తో మాట్లాడాను. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు.

# పరిషత్ ఎన్నికలకు లాంగ్ బ్రేక్...

హైదరాబాద్, ఫిబ్రవరి 24 తెలంగాణలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. 7 మున్సిపల్ కార్పోరేషన్లతో పాటు 116 మున్సిపాలిటీల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఇక పంచాయతీ ఎన్నికలు కూడా డిసెంబర్‌లో ముగిశాయి. ఇక మిగిలింది జిఖుఅ, ఓఖుఅ ఎన్నికల ప్రక్రియే. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ సత్తా చాటింది. 80 శాతానికి పైగా స్థానాలు కైవసం చేసుకుంది. ఇదే ఊపులో మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో రాజకీయ నిరుద్యోగులు సైతం త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఎన్నికల నిర్వహణపై అప్డేట్ వచ్చింది.ఇప్పట్లో ఎన్నికలు జరిగేలా కనిపించటం లేదు. ఎందుకంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించి బిల్లును రూపొందిచగా.. ప్రస్తుతం అది కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. సోమవారం సెక్రటేరియట్‌లో జరిగిన కేబినెట్ భేటీలోనూ ఈ అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి ఇప్పటికే పంపినందున దానిపై ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచిచూద్దామని సీఎం మంత్రులతో అన్నట్లు సమాచారం. అప్పటి వరకు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లకుండా ఉందామని మంత్రులతో సీఎం రేవంత్ అన్నట్లు సమాచారం. సీఎం నిర్ణయానికి మంత్రులు కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీంతో ఇప్పట్లో ఎన్నికలు జరిగే సూచనలు కనిపించటం లేదని ప్రభుత్వ వర్గాల ద్వారా వెల్లడైంది.ఇక తెలంగాణ ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి జూన్ 2న జరిగే రాష్ట్రావతరణ దినోత్సవ రోజు వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కేబినెట్ సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేకంగా నివేదిక తయారు చేయటంతో పాటు.. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలని సీఎం రేవంత్ సీఎస్ రామకృష్ణారావుకు సూచించినట్లు పార్టీవర్గాలు వెల్లడించాయి.

## కర్ణాటక కాంగ్రెస్ లో మరో వివాదం
## 38 మంది ఎమ్మెల్యేలు చాన్స్ ఇవ్వాలంటూ లెటర్

బెంగళూరు, ఫిబ్రవరి 24 కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి రాజకీయాలు వేడెక్కాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పదేపదే ఢిల్లీకి వెళ్లి వస్తున్నారు. ఇదే సమయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడంతో సీఎం మార్పుపై రెండు మూడు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం వెలువడుతుందనే సంకేతాలు వస్తున్నాయి. ఇదే సమయంలో తొలిసారి గెలిచిన 38 మంది ఎమ్మెల్యేలు.. కాంగ్రెస్ పెద్దలకు లేఖ రాయడం మరో కొత్త సమస్య వచ్చి పడింది.కర్ణాటక కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పుపై కొనసాగుతున్న సస్పెన్షన్ ఇంకా వీడలేదు. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం కుర్చీ కోసం మరోసారి ఆసక్తికర పోరు నెలకుంది. సీఎం మార్పు తప్పదని కొన్నాళ్లుగా ప్రచారం సాగుతోంది. ఈ సాగదీత పార్టీకి మంచిది కాదని, 2028 ఎన్నికల్లో గెలవాలంటే తప్పకుండా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని అధిష్ఠానాన్ని కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. కర్ణాటక పంచాయతీ హైకమాండ్‌కు పంటి కింద నలుసులా మారింది. ఈ తరుణంలో మరో కొత్త తలనొప్పి వచ్చి పడింది. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో పాటు సీఎం సిద్ధరామయ్య, డీకేలకు తొలిసారి గెలిచిన 38 మంది ఎమ్మెల్యేలు లేఖ రాశారు.కొత్తగా ఎన్నికైన తమకు క్యాబినెట్‌లో అవకాశం కల్పించాల్సి కోరుతూ 'యువ నాయకత్వం కోసం ప్రజల నుంచి వచ్చిన స్పష్టమైన తీర్పు' అని వారు ఆ లేఖలో అభివర్ణించారు. 2023 ఎన్నికల్లో విజయం తర్వాత 34 మందితో ఏర్పడిన మంత్రివర్గంలో తమలో ఎవరికి అవకాశం ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. 'మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినవారికి కూడా క్యాబినెట్‌లో చోటు కల్పించడం న్యాయమైందే' అని డిమాండ్ చేశారు. కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలని కోరిన వారు.. కనీసం ఐదుగుర్ని క్యాబినెట్‌లోకి తీసుకుంటే అనుభవానికి యువశక్తి,తోడైతే పాలన మరింత మెరుగుపడటానికి సహాయపడుతుందని వాదించారు. తొలిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన తమకు మంత్రులుగా అవకాశం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలకు క్యాబినెట్‌లోకి తీసుకోవడం అసాధారణమేమీ కాదన్న వారు.. పలు రాష్ట్రాల్లో మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులుగా, సీఎంలుగా కీలక బాధ్యతలు అప్పగించిన సందర్భాలున్నాయని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ సిద్ధాంతం, పారదర్శక పాలన పట్ల తమ నిబద్ధతను నొక్కి చెబుతూ.. యువ ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించడం వల్ల పార్టీ సంస్థాగతంగా బలోపేతమవుతుందని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని నిలుపుకోవడంలో సహాయపడుతుందని ఆ ఎమ్మెల్యేలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికే నాయకత్వం మార్పుపై మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానికి ఈ లేఖతో కొత్త చిక్కు వచ్చి పడింది.నాయకత్వ మార్పుపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ సంచలనంగా మారింది. తనను దెబ్బతీయడానికి కొందరు కుట్రలు చేస్తున్నారని, సామాజికంగా వెనుకబడిన వర్గానికి చెందిన తనపై రాజకీయ కుట్రలు సహజమేనని సిద్ధరామయ్య అన్నారు. అయితే, తాను పిరికివాడిని కాదని, అలాగే తన రాజకీయ జీవితం పూలబాట కాదన్నారు. ప్రజా మద్దతుతోనే రాళ్లు, ముళ్లున్న రాజకీయ రహదారిని దాటుతూ వచ్చానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల తనను కలిసిన మంత్రులు సతీష్ జార్ఖిహోళి, మాజీ మంత్రి రాజణ్ణ, ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం సూచిస్తామని చెప్పారు

## అన్నాడీఎంకే ను లైట్ తీసుకున్నారా...

చెన్నై, ఫిబ్రవరి 24, (న్యూస్ పల్స్) తమిళనాడు రాజకీయాల్లో దళపతి విజయ్ తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. వేలూరులో ప్రచార సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుతం జరుగుతుందని, టీవీకే క్లీన్ స్వీప్ చేస్తుందని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా పోటీ కేవలం తమ పార్టీకి, అధికార డీఎంకేకు మధ్యే ఉంటుందని ప్రకటించడం ద్వారా, అన్నాడీఎంకే ఉనికిని ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. క్షేత్రస్థాయిలో డీఎంకేకు ప్రత్యామ్నాయం తామేనని ప్రజలకు సంకేతాలు పంపడమే ఆయన ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.తమిళనాడు అంటే విజయ్.. విజయ్ అంటేనే తమిళనాడు అంటూ గతాన్ని గుర్తు చేస్తూ చేసిన వ్యాఖ్యలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. డీఎంకే పాలనపై విజయ్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది స్టాండప్ కామెడీ ప్రభుత్వమని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన ప్రభుత్వం సూపర్ స్టార్ మోడల్ అని చెప్పుకుంటున్నారని, కానీ అది నిజానికి సూపర్ స్టాండప్ కమెడియన్ మోడల్ అని ఎద్దేవా చేశారు. స్టాలిన్ ప్రకటిస్తున్న పథకాలు, చేస్తున్న వాగ్దానాలు కేవలం ప్రజలను మభ్యపెట్టడానికేనని ఆరోపించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా కేవలం తన పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవడానికేనని, అవి స్టాలిన్ ఆపరేటింగ్ ప్రొసీజర్' లా మారిపోయాయని విమర్శించారు. గత ఏడాది కరూర్ ర్యాలీలో జరిగిన విషాదకర తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ విజయ్ భావోద్వేగానికి లోనయ్యారు. రాజకీయ శత్రువులు ఎవరూ లేరని చెప్పే స్టాలిన్, మరి ఆ ఘటనకు తనను ఎందుకు బాధ్యుడిని చేశారని నిలదీశారు. ప్రభుత్వం కావాలనే తక్కువ స్థలం ఉన్న ప్రాంతాల్లో సభలకు అనుమతి ఇచ్చి, భద్రతా వైఫల్యాలకు కారణమైందని ఆరోపించారు. 2026 ఎన్నికలు దుష్ట శక్తి, స్వచ్ఛమైన శక్తి మధ్య జరిగే పోరాటమని ఆయన అభివర్ణించారు. తమిళనాడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది తనతోనే సాధ్యమని విజయ్ బలంగా నమ్ముతున్నారు. స్టాలిన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే, మరోవైపు ప్రతిపక్ష కూటమి రేసులో లేదని చెప్పడం ద్వారా ఓటర్లను తనవైపు తిప్పుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాబోయే ఎన్నికలను 'విజయ్ వర్సెస్ స్టాలిన్' మధ్య జరిగే పోరుగా అభివర్ణిస్తున్నారు. అన్నాడీఎంకే పట్టు కోల్పోయిన స్థానాల్లో టీవీకే తన బలాన్ని పెంచుకుంటే, అది రాష్ట్ర రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సీఐ ఇంట్లో ఏసీబీ సోదాలు

కడప పులివెందుల రూరల్ సీఐ ఎన్ వి రమణ మరో వివాదంలో ఇరుక్కున్నారు. సింహాద్రి పురం పోలిస్టేషన్లో లంచం తీసుకుంటూ ఎస్సై అనీల్ కుమార్ తోపాటు ఏసీబీకి సీఐ ఎన్వి రమణ పట్టుబడ్డారు. ఈ నేపథ్యంలో పులివెందుల పట్టణంలోని మైత్రి లేఔట్ లోని తన ఇంటి నుంచి విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు ఒక హోమ్ గార్డ్ తో రెండు సంచుల్లో తరలించే ప్రయత్నం చేసారు. సీఐ కి చెందిన విలువైన వస్తువులతో వెళుతున్న హోం గార్డ్ ఇంటికి తనిఖీకి ఏసీబీ అధికారులు రావడం చూసి పరార్ అయ్యాడు. సీఐ వెంకట్ రమణ కు చెందిన డాక్యుమెంట్లు, ఇతర వస్తువులు ఇక్కడ పడేసి హోంగార్డు పారిపోయాడు. ఏసీబీ అధికార్లు ఇంటిపై సోదాలు చేస్తారన్న సమాచారం తో సిఐ కుటుంబం ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయింది. హోమ్ గార్డ్ పడవేసి న డాక్యుమెంట్లు, ఇతర వస్తువుల విలువ ఎంతో అని ఏసీబీ లెక్క గడుతోంఇ. రాత్రి మూడు గంటల వరకుసోదాలు కొనసాగాయి. సీఐ కి ఉన్న రెండు ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు.

# కల్తీ పాల ఘటన,దర్యాప్తు ముమ్మరం

రాజమండ్రిలో కల్తీ పాలు పై ప్రభుత్వం సీరియస్ గా స్పందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతోఅధికారులు దర్యాప్తు ముమ్మరం చేసారు. ఒక పాల క్యాన్ లో పాలు కల్తీ జరిగినట్టు ప్రాథమికంగా గుర్తించారు. పాల వ్యాపారి అడ్డాల గణేష్ పై పోలీసులు నాలుగు హత్య కేసులు నమోదు చేసారు. గణేష్ పై రాజమండ్రి త్రీటౌన్ వన్టౌన్ బొమ్మూరు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. కల్తీ పాలు ఘటనలో 16 మందిని బాధితులుగా గుర్తించారు. నలుగురు మృతి చెందినట్లు వెల్లడించారు. కనకరత్నం అనే వృద్ధురాలు మొదటగా మృతి చెందినట్లు బంధువులు చెబుతున్నారు. 12 మంది ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురు చిన్నారులు వున్నారు. నలుగురు పరిస్థితి విషమంగా వుంది. చౌడేశ్వరి నగర్, లాలాచెరువు, కంబాలపేట, వి ఎల్ పురం ప్రకాశం నగర్, రాజేంద్రనగర్ మోరంపూడి ప్రాంతాల్లో పాలు వ్యాపారి పాలు పోసినట్టు అధికారులు నిర్ధారించారు. బాధితుల కోసం 14 ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటుచేసారు. బాధితుల నుంచి రక్త నమూనాలు సేకరించి లాబరేటరీలకు పంపారు.

# రాష్ట్రానికి సీఎం రేవంతా రంగనాథా ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్సున్నం చెరువులో ఐదు ఎకరాల భూమిపై కాంగ్రెస్ పార్టీ నేతలు కన్నేస్తే ఆ భూమి వదిలేసి పెన్సింగ్ చేస్తున్నారు హైడ్రా అధికారులు. హైడ్రాను అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయల భూమి కాంగ్రెస్ నాయకులు కబ్జా చేస్తున్నారు. సున్నం చెరువుకు సంబంధించిన భూములను కాపాడకపోతే కోర్టును డిఓపీటి ఆశ్రయిస్తాం అంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేసారు.మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో సున్నం చెరువు , నల్ల చెరువు , బోయిన్ చెరువు ,కాముని చెరువు లను అభివృధి చేశాం. హైడ్రా కమిషనర్ ప్రవర్తనలను ఖండిస్తున్నాం. సున్నం చెరువు చెరువు భూమి కబ్జా అవుతుంది అని ఇరిగేషన్ శాఖ 47 లక్షలతో ఫెన్సింగ్ వేశారు. 2017 సంవత్సరంలో సున్నం చెరువు సంబంధించిన భూమి కాపాడటం కోసం పెన్సింగ్ వేశారు. హైడ్రా అధికారులు 2014 గూగుల్ మ్యాప్ ఆధారంగా పెన్సింగ్ వేశామంటున్నారు. ఐదు ఎకరాల పై చిలుకు భూమి వదిలేసి పెన్సింగ్ వేస్తున్నారు. అదే భూమి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకుల కబ్జా చేస్తున్నారని స్థానికులు చెప్పారు. సున్నం చెరువు వెళ్లి చూస్తూ కళ్ళకు కట్టినట్లు కబ్జా అవ్వడానికి హైడ్రా అధికారులు ఐదు ఎకరాల భూమి వదిలేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృధి కనపడకుండా దుర్గం చెరువు ,అమరవీరుల స్థూపం దగ్గర లైట్లు ఆపేస్తారు అధికారులు. హైడ్రా అధికారులు అభివృధి చేసిన పార్కుల చెరువుల వద్ద లైట్లు వెలుగటం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. కూకట్ పల్లి నియోజక వర్గంలో అన్ని చెరువులు పార్టులు కాపాడి అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. చెరువుకు మాత్రమే పెన్సింగ్ వేసి ఐదు ఎకరాల భూమి ఎందుకు వదిలేశారు హైడ్రా కమిషనర్. 2017 లో ప్రభుత ప్రభుత్వ అధికారులు వేసిన పెండింగ్ కరెక్ట్ నా...? 2014 గూగుల్ మ్యాప్ ఆధారంగా హైడ్రా అధికారులు పెన్సింగ్ వేసి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని వదిలేయం కరెక్టేనా...? ప్రజలకు సంబంధించిన సున్నం చెరువు ఐదు ఎకరాల భూమి కాపాడకపోతే కోర్టును , డిఓపీటి ఆశ్రయిస్తాం . రెవిన్యూ,పోలీస్, హైడ్రా జిహెచ్ఎంసి అన్నిట్లో హైడ్రా కమిషనర్ ఎందుకు తలదురుస్తున్నారు ఎందుకు...? అసలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా...రంగనాథ్ నా అని ప్రశ్నించారు.

# పోలీస్ బ్రదర్స్ పై చీటింగ్ కేసు నమోదు

## మహిళను నమ్మించి రూ.1.82 కోట్లు వసూలు చేసిన ఇద్దరు ఎస్సైలు



భద్రాద్రి కొత్తగూడెం మోసాలను అరికట్టాల్సిన ఖాకీలే అక్రమాలకు తెరతీశారు. వ్యాపారంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు ఇప్పిస్తామని నమ్మించి ఓ గిరిజన మహిళ వద్ద ఏకంగా రూ.1.82 కోట్లు వసూలు చేశారు.

లాభాల మాటేమో కానీ కనీసం ఆమె ఇచ్చిన డబ్బు కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేశారు. దీంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన బాధిత మహిళ ఫిర్యాదు తో బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

సారపాకకు చెందిన భూక్యా కుమారి 2023లో భద్రాచలం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మహేశ్తో పరిచయంతో ఓ వ్యాపారంలో పెట్టుబడి పెట్టింది.

మహేశ్ సోదరుడు, ఎస్సై కూడా అయిన రాణాప్రతాప్, వారి తండ్రి చంద్రయ్య కూడా పెట్టుబడి పెట్టడంలో కీలకంగా వ్యవహరించారు. తక్కువ కాలవ్యవధిలోనే 35 శాతం లాభాలు వస్తాయని ముగ్గురు కలిసి ఆమెను నమ్మించి రూ.1.82 కోట్లు వసూలు చేశారు.

డబ్బుల విషయమై అడిగితే దాటవేత వైఖరి అవలంబించారు. డబ్బు ఇవ్వాలని గట్టిగా అడిగితే బెదిరింపులకు పాల్పడ్డారు. పెట్టుబడి కోసం తెచ్చిన అప్పు వడ్డీ పెరిగిపోతుండటంతో ఆమె అన్ని ప్రయత్నాలు చేసి విసిగిపోయింది.

పోలీసులను ఆధారాలతో సహా ఆశ్రయించగా మహేశ్, రాణా ప్రతాప్ తో పాటు వారి తండ్రి చం ద్రయ్యపై కేసు నమోదు చేసారు. కాగా కొద్దినెలల కిందట రాణాప్రతాప్ భార్య ఆత్మహత్య చేసుకోగా.. రాణాప్రతాప్, ఆయన సోదరుడు మహేశ్ పై కేసు నమోదవడంతో జెలుకు వెళ్ళి వచ్చారు.

# గ్రామాల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

గుంటూరు.. పత్తిపాడు లో ఏబీ పాలెం నుండి వంగి పురం వరకు రోడ్లు వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు వెల్లడించారు. త్వరలో ఓల్డ్ మద్రాస్ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. ప్రత్తిపాడు పెదనందిపాడు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నాం. రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వం కి దక్కుతుంది. సైబర్ నేరగాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వ్యవసాయం యంత్ర పరికరాలను అందిస్తుందన్నారు..

# "విజయవాడ అభివృద్ధే మా లక్ష్యం" ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం



విజయవాడ : నగర అభివృద్ధే లక్ష్యంగా... విజయవాడ నగరాన్ని భవిష్యత్లో ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇందుకోసం స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ పనులతో పాటు నగర సుందరీకరణ కి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తయారైందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గ్రేటర్ విజయవాడ కాకముందే నగరంలోని సమస్యలను ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, సుజనా చౌదరిలతో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నగరాభివృద్ధిపై కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, కార్పొరేటర్ చంటి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ రానున్న వర్షాకాలం దృష్ట్యా, నగరంలో వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు విజయవాడ నగర పాలక సంస్థ వారు తయారుచేసిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) సమీక్షించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం పంట కాలువ డ్రైన్ 2.5 మీటర్లు ఉండగా ప్రస్తుత డిపిఆర్ ప్రకారం 8 మీటర్లకు వెడల్పు పెంచడం వల్ల వర్షపు నీరు నగరంలో నిలవ ఉండకుండా ప్రవహించేటట్టు చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో ఇంకా ను వర్షపు నీటి డ్రైన్ ల నిర్మాణం ఎక్కడైతే అసంపూర్తిగా ఉన్నాయో వాటిని పూర్తి చేసేటట్టుగా, ముఖ్యంగా కొండ ప్రాంతాలలో వర్షపునీటి నిలువల సమస్య లేకుండా ఈ డ్రైన్లు నిర్మించే విధంగా డిపిఆర్ తయారు చేశామని అన్నారు. అమరావతి ప్రాంతానికి అనుబంధంగా ఉన్న విజయవాడ నగర అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం నుంచే స్ట్రామ్ వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించి డీపీఆర్ (ఆఖఖీ) సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. గత పాలక మండలి డిపిఆర్ సిద్ధం చేయటానికి కూడా సుముఖత వ్యక్తం చేయకపోవటంతో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో డీపీఆర్ పూర్తి చేయించినట్లు తెలిపారు. గతంలో ఎల్ అండ్ టీ సంస్థ చేపట్టిన డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రాంమ్ వాటర్ పనుల్లో ఉన్న లోపాలను గుర్తించామని, వాటిని సరిదిద్దుతూ ఎక్కడా సమస్యలు లేకుండా సమగ్ర డీపీఆర్ రూపొందిస్తున్నామని వివరించారు. నగరంలో నేషనల్ హైవేలో, పలు ప్రాంతాల్లో రాబోయే ఆర్.ఓ.బీలు (ఖీాఃలు), ఆర్.యూ.బీలు (ఖీజఃలు) నిర్మాణానికి సంబంధించిన పనుల్లో రైల్వే, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి , మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సమన్వయం చేసుకునే దిశగా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించే అంశంపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నగరంలోని మూడు ప్రధాన కాలువలను అందంగా తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల్లో కలిసే ప్రాంతాల్లో మినీ ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.రాబోయే గ్రేటర్ విజయవాడను దృష్టిలో ఉంచుకుని నగరంలో చిన్నచిన్న సమస్యల పరిష్కారం నుంచి భారీ మౌలిక సదుపాయాల వరకు అన్ని అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరి లతో కలిసి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యేలతో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి పూర్తి ప్రణాళికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు

# రాష్ట్ర ప్రత్యేక బహుమతి సాధించిన యస్టి జోసెఫ్ స్కూల్ విద్యార్థి నేసే రుత్విక్



పత్తికొండ/తుగ్గలి: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని యస్టి జోసెఫ్ స్కూల్ విద్యార్థి నేసే రుత్విక్ అబాకస్ మరియు వేదిక్ ఓలంపియాడ్ 2026 రాష్ట్ర స్థాయి ప్రత్యేక బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు జస్టి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 22వ తేది ఆదివారం కడప నగరం బాలాజీ నగర్ లోని శ్రీహరి డిగ్రీ కళాశాలలొ రైజింగ్ నాలెడ్జ్ సంస్థ రాష్ట్ర అధికారులు అబాకస్ మరియు వేదిక్ ఓలంపియాడ్ 2026 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ పోటీ పరీక్షలలో రెండో తరగతి విద్యార్థి నేసే రుత్విక్ రాష్ట్ర స్థాయి ప్రత్యేక బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు.రైజింగ్ నాలెడ్జ్ సంస్థ రాష్ట్ర అధికారులు పంపిన ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను,మెడల్ ను ఆమె విద్యార్థి నేసే రుత్విక్ కి బహూకరించి,శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.అబాకస్ మరియు వేదిక్ ఉపాధ్యాయురాలు లక్ష్మి,లీలావతి,ఇందు,సుజాత మరియు పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థి నేసే రుత్విక్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# పాతబస్తీ హిందువులకు రక్ష భాగ్యలక్ష్మీ అమ్మవారు కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని కుట్రలు చేసినా కరీంనగర్ మహాశక్తి అమ్మవారి, భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే తట్టుకుని కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నాం. మొక్కులు తీర్చుకునేందుకే భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చాం. బాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం చాలా పవర్ ఫుల్..బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పంజాబ్ స్వర్ణ దేవాలయం తరహాలో భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మారుస్తామని అన్నారు.

పాతబస్తీ హిందువులకు రక్ష భాగ్యలక్ష్మి అమ్మవారు. గతంలో ఎంతో మంది హిందువులు పాతబస్తీ నుండి వెళ్లారు. అమ్మవారి శక్తి తెలుసుకుని మళ్లీ పాతబస్తీకి విచ్చేశారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభించిన. కేసీఆర్ సర్కార్ దాడులను తట్టుకుని ప్రజా సంగ్రామ యాత్రను దిగ్విజయం చేశాం. ప్రజాసంగ్రామ యాత్ర ద్వారా 1640 కి.మీలు నడిచిన. పాదయాత్ర ప్రారంభించి 1640 రోజులు పూర్తయ్యింది. మజ్లిస్ కంచుకోటను బద్దలు కొట్టి ఇదే చోట ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభించినా. హైదరాబాద్ లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకోవడానికి మేం సిద్ధం. కాంగ్రెస్, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా మా బూట్లు నాకాల్సిందేనని మజ్లిస్ నేతలు చెబుతున్నారంటే సిగ్గుండాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలరా మీది ఓ బతుకేనా? మీరు నిజంగా హిందువులైతే మీలో రక్తం ఉంటే ఆ పార్టీలను వదిలి కాషాయ జెండా పట్టండి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 27 నెలలైంది నాటి నుండి నేటి వరకు దేవాలయాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి మొదలు సంతోష్ నగర్ భూలక్ష్మి, బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయి. ఇంత పెద్ద ఎత్తున ఆలయాలపై దాడులు జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదని అన్నారు.

గోహత్యలు, లవ్ జిహాదీల పేరుతో హిందూ అమ్మాయిలపై డ్రగ్స్ ఇస్తూ అత్యాచారాలు చేస్తున్నా స్పందించరా? హిందూ ధర్మాన్ని కాపాడాలనే సంకల్పంతో కసితో మేం పనిచేస్తున్నాం. హిందూ సమాజం జాగ్రుతం కాకపోతే అందరవి బిచ్చపు బతుకులే అవుతాయి. హనుమాన్, అయప్ప, భవానీ మాల వేసుకుంటే సెలవు ఇవ్వరు. మాల వేసుకున్న పిల్లలను కూడా స్కూలుకు రానీయ్యడం లేదు. అయినా భరిస్తూ ఉందామా, కరీంనగర్ లో ముస్లిం మహిళలంతా ఒక్కటై బీజేపీకి ఓటేశారు. బాన్సువాడలో ఎంఐఎం పార్టీ నేతలు హిందువులపై రాళ్ల దాడి చేసినా పట్టించుకోరా? ఆ రాళ్లదాడి ద్రుశ్యాలను డీజీపికి, మీడియాకు పంపినా పట్టించుకోలే, దాడి బాధ్యులను కాకుండా బాధితులను, అమాయక హిందువులను అదుపులోకి తీసుకోవడం సిగ్గు చేటని అన్నారు.

పోలీసులారా మీరు వెంటనే అక్రమ అరెస్టలు ఆపండి.. దాడులు చేసిన ఎంఐఎం గూండాలను వెంటనే అరెస్ట్ చేస్తారా? లేదా? లేనిపక్షంలో నేనే స్వయంగా

# హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ పోలీసులు

బేగంపేట ద్విచక్రవాహనదారుల ప్రాణాలను రక్షించాలనే లక్ష్యంతో మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ బ్యాంక్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం మంగళవారం బేగంపేట ప్రాంతంలో అమలులోకి వచ్చింది. ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించని ద్విచక్రవాహనదారులను గుర్తించి వారి వివరాలు నమోదు చేసి, వారికి హెల్మెట్లు అప్పుగా ఇస్తామని తెలిపారు. 24 గంటల లోపు కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి, అప్పుగా తీసుకున్న హెల్మెట్లు తిరిగి హెల్మెట్ బ్యాంక్లో జమ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ద్విచక్రవాహనదారుల మరణాలు హెల్మెట్ లేకపోవడం వల్లనే జరుగుతున్నాయని తమ అధ్యయనంలో తేలిందన్నారు. తనిఖీల సమయంలో హెల్మెట్ ధరించకపోవడానికి కొందరు హడావిడిలో ఇంట్లో మరిచిపోయామని, జుట్టు రాలిపోతుందనే భయంతో, లేదా తల?మెడ నొప్పుల కారణంగా ధరించడం లేదని వివిధ సాకులు చెబుతున్నారని వెల్లడించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు ఇప్పుడు ఈ హెల్మెట్ బ్యాంక్స ద్వారా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చలానా విధించడం మాత్రమే కాకుండా, ప్రాణ రక్షణపై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వాహనదారుడిని గుర్తించి వివరాలు నమోదు చేసి హెల్మెట్లు అప్పుగా ఇస్తామని, 24 గంటల తరువాత అదే హెల్మెట్లు బ్యాంక్లో తిరిగి జమ చేయాలని డీసీపీ రాహుల్ రెడ్డి స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో అల్వాల్, తిరుమలగిరి ప్రాంతాల్లో కూడా ఈ హెల్మెట్ బ్యాంక్ను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, బేగంపేట ఆర్ఎస్ఐ అశోక్ రెడ్డి, తిరుమలగిరి సీఐ సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంలో స్త్రీ స్వేచ్ఛ: సూత్రాలు, అపోహలు మరియు ముందుకుసాగే మార్గం

ఇస్లాంలో స్త్రీ స్వేచ్ఛ గురించి చర్చ తరచుగా స్టీరియోటైప్లు, సాంస్కృతిక అలవాట్లు మరియు రాజకీయ శబ్దాల ద్వారా ఏర్పడుతుంది. ఇస్లామి ఇస్లామిక్ మూలాలను నేరుగా పరిశీలించినప్పుడు, చాలా మందికి మతం వాస్తవానికి ఏమి బోధిస్తుందో తెలియదు. ఇస్లామిక్ మూలాలను నేరుగా చూసినప్పుడు స్పష్టమైన చిత్రం బయటపడుతుంది. స్త్రీలకు దాదాపు ఏ హక్కులూ లేని సమయంలో ఇస్లాం బలమైన హక్కులను నిర్దేశించింది. ఖురాన్ అవతరించినప్పుడు, అరేబియాలో స్త్రీలకు కొన్ని రక్షణలు మాత్రమే ఉన్నాయి. కొంతమంది వారసత్వాన్ని తిరస్కరించారు లేదా ఆస్తిగా పరిగణించబడ్డారు. పురుషులు మరియు మహిళలు ఒకే ఆత్మ నుండి వచ్చారని మరియు ఒకే ఆధ్యాత్మిక విలువను పంచుకుంటారని బోధించడం ద్వారా ఇస్లాం ఈ పద్ధతులను విచ్ఛిన్నం చేసింది. కుటుంబ జీవితం, విద్య మరియు సమాజంలో మహిళల హక్కులకు ఈ సూత్రం ఆధారం అయ్యింది. వివాహం తర్వాత, ఆమెకు వరకట్నం (మహర్) లభిస్తుంది, ఇది ఆమె ప్రత్యేక ఆస్తి, మరియు ఆమె తన వ్యక్తిగత సంపదను ఇంటి నిర్వహణ కోసం ఖర్చు చేయవలసిన బాధ్యత లేదు – ఇది భర్త వద్ద మాత్రమే ఉంటుంది. ఈ ఆర్థిక స్వయంప్రతిపత్తి ఆమె స్వేచ్ఛను కాపాడుతుంది, ఆర్థికి అవసరం వల్ల ఆమె దుర్వినియోగమైన లేదా అవాంఛనీయ పరిస్థితిలో ఉండటానికి బలవంతం చేయబడదని నిర్ధారిస్తుంది. విద్య హక్కు ఒక సామాజిక హక్కు మాత్రమే కాదు, మతపరమైన విధి కూడా. లింగంతో సంబంధం లేకుండా ప్రతి ముస్లింకు జ్ఞానాన్ని ముస్లింకు జ్ఞానాన్ని పొందడం తప్పనిసరి అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేర్కొన్నారు. ఈ స్వేచ్ఛను ఉపయోగించుకుని పండితులు, న్యాయనిపుణులు మరియు సంస్థల స్థాపకులుగా మారిన ముస్లిం మహిళల ఉదాహరణలు చరిత్రలో చాలా ఉన్నాయి. ఉదాహరణకు, ఫాతిమా ఫాతిమా అల్-ఫిహ్రి అల్-ఖరావియ్యిన్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు.సామాజిక రంగంలో, ఎంపిక స్వేచ్ఛ అనేది ఇస్లామిక్ న్యాయశాస్త్రం యొక్కచర్చించలేని సిద్ధాంతం. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో సాంస్కృతిక పద్ధతులు, బలవంతపు వివాహం మరియు మహిళల విద్యపై పరిమితులు వంటివి కొన్నిసార్లు మత సంప్రదాయంతో ముడిపడి ఉన్నాయి. అయితే, వివాహం లేదా విద్యలో ఎంపిక చేసుకునే విషయంలో ఇస్లాం వైఖరి స్పష్టంగా ఉంది, స్త్రీ స్వేచ్ఛగా మరియు స్పష్టమైన అనుమతి లేకుండా అది చెల్లదు. తండ్రి, సోదరుడు లేదా భర్త పాత్రలో, పురుషులు మతపరమైన బాధ్యతలను నెరవేర్చడానికి దోహదపడతారు, ఆంక్షలను అమలు చేసేవారు కాదు. ఈ సూత్రం విడాకుల హక్కును కూడా కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇస్లామిక్ చట్టం ఒక మహిళ వివాహం దుర్వినియోగం లేదా ఇకపై నిలకడగా లేకుంటే దానిని రద్దు చేసుకునే నిబంధనలను అందిస్తుంది. ఈ చట్టాల యొక్క ప్రత్యేకతలు చరిత్ర అంతటా భిన్నంగా వివరించబడినప్పటికీ, అంతర్లీనసూత్రం స్త్రీ శ్రేయస్సు మరియు మావద్దా మరియు రహ్మా-ప్రేమ మరియు దయతో కూడిన జీవితానికి ఆమె హక్కును రక్షించడం.ఇస్లాంలో స్త్రీ స్వేచ్ఛ గురించి జరిగే ఏదైనా నిజాయితీ చర్చ ఆదర్శానికిమరియు వాస్తవికతకు మధ్య ఉన్న అగాధాన్ని అంగీకరించాలి, అనేకసమకాలీన సమాజాలలో, మత గ్రంథాల యొక్క పితృస్వామ్య వివరణలు మరియు నిర్బంధ సాంస్కృతిక నిబంధనలను విధించడం ఉపయోగించబడ్డాయి. ఈ విశ్వాసం మొదట అందించడానికి ప్రయత్నించిన స్వేచ్ఛలను అణచివేస్తుంది. ఈ ఉద్రిక్తతలో ఎక్కువ భాగం "ఇస్లాం దైవికంగా ప్రేరేపించబడిన మార్గం" మరియు "ముస్లిం సంస్కృతి మానవ నిర్మిత నిర్మాణం" మధ్య గందరగోళం నుండి వచ్చింది.వలసవాద రాజకీయ అస్థిరత మరియు కొన్ని ప్రాంతాలలో సాహిత్యవాద భావజాలాల పెరుగుదల మహిళల హక్కుల తిరోగమనానికి దారితీశాయి, మహిళలకు విద్య నిరాకరించబడిన, వారి ఉద్యమాలలో పరిమితం చేయబడిన మరియు ప్రజా రంగం నుండి మినహాయించబడిన వాతావరణాన్ని సృష్టించాయి. యువ విద్యావంతులైన ముస్లింలు, పండితులు మరియు ముస్లిం మహిళలు ఇస్లాం యొక్క సమానత్వ స్ఫూర్తికి తిరిగి రావాలని వాదించడానికి ఖురాన్ మరియు ప్రవక్త సంప్రదాయాల ద్వారా ఈ ధోరణులను సవాలు చేయాలి. మహిళా విముక్తి పశ్చిమ దేశాల నుండి వచ్చినది కాదని, వారి స్వంత మత గుర్తింపు యొక్క ప్రాథమిక అవసరం అని వారు నొక్కి చెప్పాలి. ఈ ఆలోచనాపరులు ఇజిహాద్ లేదా స్వతంత్ర చట్టపరమైన తార్కికంలో పాల్గొనాలి. పితృస్వామ్య సంప్రదాయాలను కూల్చివేసి, న్యాయం మరియు సమానత్వం యొక్క ముఖ్యమైన ఇస్లామిక్ విలువలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి. మహిళల రాజకీయ ఏజెన్సీ ఇస్లామిక్ సంప్రదాయంలో వారి స్వేచ్ఛకు మరొక కీలకమైన అంశం. విశ్వాసం యొక్క ప్రారంభ రోజుల నుండి, మహిళలు సమాజ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొనేవారు. ఇస్లామిక్ చరిత్ర మహిళలను నాయకులకు సలహా ఇవ్వడం మరియు అవసరమైనప్పుడు యుద్ధాలలో పాల్గొనడం వంటి ఉదాహరణలతో సమృద్ధిగా ఉంది. నేడు, ఈ వారసత్వం ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, శాస్త్రీయ మరియు కళాత్మక రంగాలలోకి ప్రవేశించే ముస్లిం మహిళల ఉద్యమంగా మారాలి. ప్రజా జీవితంలో వారి ఉనికి వారి విశ్వాసం నుండి నిష్క్రమణ కాదు, దాని అభివ్యక్తి. భారత ముస్లిం సమాజం ఈ విషయంలో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది, ముఖ్యంగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్రలు పోషించిన ముస్లిం మహిళల చారిత్రక వారసత్వాన్ని పునరుద్ధరించడంలో, భారతీయ ముస్లింలు – ముఖ్యంగా మహిళలు తమ ముస్లిం గుర్తింపును వారి రాజకీయ, వృత్తిపరమైన మరియు సామాజిక ఆకాంక్షలతో అనుసంధానించడం ద్వారా స్వేచ్ఛా మహిళ అంటే ఏమిటో పునర్నిర్వచించుకోవాలి.ఇస్లాంలో మహిళలకు స్వేచ్ఛ అనేది ఒక డైనమిక్ మరియు పరిణామాత్మకమైనది, ఇది స్త్రీ ఎంపికలు – పని చేయడం, ఇంట్లో ఉండటం, నాయకత్వం వహించడం లేదా అనుసరించడం – ఆమెకు దేవుడు ఇచ్చిన ఏజెన్సీ యొక్క వ్యక్తీకరణలుగా గౌరవించబడే వాతావరణం వైపు ఒక ప్రయాణం. సామాజిక మరియు చట్టపరమైన హక్కులు ఉన్నత నైతిక లక్ష్యంలో ఆధారపడినప్పుడే నిజమైన విముక్తి సాధించబడుతుందని నొక్కి చెప్పడం ద్వారా ఇస్లామిక్ చట్రం మానవ హక్కులపై ప్రపంచ సంభాషణకు ఒక విలక్షణమైన దృక్పథాన్ని అందిస్తుంది. మానవ వ్యక్తి యొక్క అంతర్గత గౌరవంపై దృష్టి పెట్టడం ద్వారా, ఇస్లాం ఆధునిక ప్రపంచంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ రకాల దోపిడీలకు వ్యతిరేకంగా బలమైన రక్షణను అందిస్తుంది. ఆధునిక ముస్లిం ప్రపంచం, ముఖ్యంగా భారతీయ ముస్లింలు, ఈ ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి కృషి చేయాలి. ప్రతి స్త్రీకి స్వేచ్ఛ ఒక స్పష్టమైన వాస్తవికతగా మారుతుందని నిర్ధారించుకోవాలి.

అల్తాఫ్ మీర్, ఖష్త్ర.ఆ. జామియా మిలియా ఇస్లామియా

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కృషి చేయాలి...

### ఎంపీపీ రామాంజినమ్మ

### సర్పంచ్ బాలమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన అధికారులు.




తుగ్గలి: ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ రామాంజినమ్మ,జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి,ఎర్ర నాగప్ప లు తెలియజేశారు. మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు రామాంజినమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని అధికారులు నిర్వహించారు.సర్వసభ్య సమావేశంలో ముందుగా మిాటే తాండ గ్రామ సర్పంచ్ రమావత్ బాలమ్మ మృతి పట్ల అధికారులు,ప్రజాప్రతినిధులు కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు.అనంతరం వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికలను చదివి అధికారులకు వినిపించారు.అనంతరం ఆరోగ్యశాఖ తరపున ఏఎన్ఎం సరస్వతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సర్వేల ద్వారా ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏఎన్ఎం విధులను నిర్వహించలేకపోతున్నామని ఆమె సభాముఖంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేశారు.ఈ సర్వేల ద్వారా సమయం వృధా అయ్యి ప్రజలకు అందించిన సేవలను అందించలేకపోతున్నామని ఆమె అధికారులకు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ వ్యాక్సినేషన్ రోజు మాత్రమే ఆరోగ్య శాఖ వారికి సర్వే మినహాయింపు ఉంటుందని,మిగతా రోజులు సర్వేలు అన్ని శాఖల అధికారులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలియజేశారు.అనంతరం ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం త్వరలో ముగుస్తుండడంతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల సర్పంచులను ఘనంగా సన్మానించే కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి,డిప్యూటీ ఎంపీడీవో మారుతి ప్రసాద్,పగిడిరాయి మెడికల్ ఆఫీసర్ అనిల్,వెటర్నరీ డాక్టర్ బాలకృష్ణ,ఏపీఎం రాధాకృష్ణ,ఏపీవో రామకృష్ణ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్,ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ మధుసూదన్,ఏఈఓ లక్ష్మీనారాయణ, సిఆర్పి నగేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబిక,ఎంపీపీ గౌరవ సలహాదారులు హనుమంతు,కో ఆప్షన్ మెంబర్ చాంద్బాషా,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నృరసింహ మాలాధారులు అహోబిలంకి పయనం



శిరివెళ్ల శి రివేళ్ళ:; సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి గురు స్వామి లక్ష్మీ నరసింహుడు ఆధ్వర్యంలో మాలదారులు సుమారు 30 మంది భక్తులు స్వామి మాల ధరించిన స్వాములు 41 రోజులు పాటు భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో కఠోర దీక్ష, చేసి, ప్రత్యేక పూజలు, దీక్ష విరమణ చేసి అహోబిలానికి మంగళవారం బయలుదేరారు. 11 మంది స్వాములు కాలినడకన అహోబిలానికి బయలుదేరారు.స్థానిక రామాలయం లో గురుస్వాములతో ఇరుముడి కట్టించుకుని మేళతాళాలతోబయలుదేరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దాదాపు 4.35 కోట్ల మంది ప్రజలకు ప్రతి నెల నిత్యావసరాలు మంత్రి నాదెండ్ల

అమరావతి రాష్ట్రంలో ఆహార భద్రత, రైతు సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం నుంచి సహకారం లభిస్తోందని పేర్కొన్నారు.మంగళవారం శాసనసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో 29,796 ఫేర్ ప్రైస్ షాపుల ద్వారా సుమారు 1.48 కోట్ల రేషన్ కార్డుదారులకు సేవలు అందుతున్నాయి. దాదాపు 4.35 కోట్ల మంది ప్రజలకు ప్రతి నెల పౌర సరఫరా శాఖ ద్వారా నిత్యావసరాలు అందుతున్నాయని అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టి క్యూఆర్ కోడ్ ద్వారా సరఫరా వివరాల ట్రాకింగ్ సౌకర్యం కల్పించారు. 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటింటికీ రేషన్ డోర్ డెలివరీ సదుపాయం అమలు. రేషన్ షాపుల ద్వారా బియ్యం, పంచదార, మిల్లెట్లు, గోధుమ పిండి తక్కువ ధరలకు అందజేత. పౌష్టికాహారానికి ప్రోత్సాహంగా రాగి, జొన్నల పంపిణీ ప్రారంభం. ఫోర్టిఫైడ్ గోధుమపిండి మార్కెట్ ధర ?70 ఉండగా ?20కే అందుబాటులో, దీపం-2" పథకం ద్వారా ఇప్పటివరకు 3.7 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ. ప్రతి ఏడాది అర్హ మహిళలకు 3 సిలిండర్లు సబ్సిడీతో అందజేత. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద ఫైన్ రైస్ సరఫరా. రైతుల నుంచి భారీ స్థాయిలో ధాన్యం సేకరణ; 24 గంటల్లో చెల్లింపులు అమలు. ధరల స్థిరీకరణకు ప్రైస్ మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు, వినియోగదారుల హక్కులపై అవగాహన కోసం పాఠశాలల్లో కన్స్యూమర్ క్లబ్బులు ఏర్పాటు. రేషన్ కార్డుల కోసం వాట్సాప్ ద్వారా దరఖాస్తు, వేగవంతమైన సేవలు అందుబాటులో. ప్రభుత్వం పారదర్శకతతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.

## చట్ట సభల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

### జనసేన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి నాదెండ్ల సూచన



అమరావతి క్షేత్ర స్థాయి ప్రజా ˇమస్యలను మరింత బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనిచేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శాసనసభ, మండలిలో జరుగుతున్న తీరు, పార్టీ ప్రజాప్రతినిధులు అడుగుతున్న ప్రశ్నలు, పాల్గొంటున్న చర్చలు, చట్టసభల్లో అనుసరించబోయే వ్యూహం గురించి సోమవారం అసెంబ్లీలోని జనసేన పార్టీ శాసనసభా పక్ష కార్యాలయంలో మనోహర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రసార మాధ్యమాల్లో మాట్లాడే సమయంలో పూర్తి పరిజ్ఞానంతో మాట్లాడాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూనే? వైసీపీ కులాల మధ్య పెడుతున్న చిచ్చుల కుట్రలను ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విలువైన చట్టసభల సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ముందస్తు ప్రణాళికతో సభకు రావాలని చెప్పారు. ప్రజా సమస్యలను, ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు.

ఈ నెల 26వ తేదీ నుంచి పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాల నిర్వహణకు తగినంత సమయం కేటాయించాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకి సమాయత్తం కావాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.

## ఎం బి యు ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. చంద్రగిరి మండలం, రంగంపేటలో ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్లో ఘటన జరిగింది. మృతురాలు పుంగనూరు నియోజకవర్గం లోని మంగళం కు చెందిన విద్యార్థి భువన. మోహన్ బాబు యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఫైనల్ ఇయర్ బీటెక్ చదువుతోంది. విషయం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ అన్నారు.

# లాలూచీ మనుషుల నుండి కాపాడండి



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 24 ఫిబ్రవరి 2026కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు 2014, 2022 లలో వీధి అమ్మకాల నియంత్రణ రక్షణ చట్టం తేవడం ద్వారా వారి జీవనోపాధిని రక్షించడానికి స్పష్టమైన నిబంధనలు కల్పించడం జరిగినది. అందువలన వీధి వ్యాపారుల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ స్థానిక సంస్థల బాధ్యత అని, వాటన్నింటిని తుంగలో త్రొక్కి స్థానిక మాజీ ప్రజా ప్రతినిధుల అండ దండలతో వీధి వ్యాపారులను బెదిరించి మామూళ్లు వసూలు చేస్తున్నారని, పైపెచ్చు డబ్బులు ఇవ్వకుండా వారు అమ్మకానికి పెట్టిన వస్తువులు తీసు కెళ్లుతున్నారని వీధి వ్యాపారులు తమ వ్యధను వెళ్లబోసుకున్నారు. మామూళ్లు ఇవ్వని పక్షములో వారిపై చట్టపరమైన విధానాలు అవలంబించకుండా, నోటీసులు ఇవ్వకుండా మరియు పునర్వ్యవస్థీ కరణ ఏర్పాట్లు చేయకుండా తీసుకునే బలవంతపు చర్యలు చట్టానికి విరుద్ధం అని, వీధి వ్యాపారులను అకస్మాత్తుగా లేదా బలవంతంగా తొలగించడం అమానుషమని, దౌర్జన్యమణి అందుకు సంబంధించి నిన్నటి రోజున అంగవికలాంగునికి చెందిన గుడిసెను, డబ్బాను ధ్వంసం చేసినందు వలన స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు అక్కడి వారిని కలసి చట్టము గురించి అవగాహన కల్పిస్తూ మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగినది. ఈ విషయమై గత ఏడాది ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర సర్వోత్తమ న్యాయ స్థానంకు వెళ్ళిన సంగతి జగమెరిగిన సత్యం కాగా తత్ ఫలితముగా మునిసిపల్ అధికారుల ఆదేశాలతో అక్రమంగా తాయి బజార్ పేరిట వాసులు చేస్తున్న రోజు వారి ముడుపులు ఆపడం జరిగినది. గత మునిసిపల్ కౌన్సిల్ లో వీధి వ్యాపారుల అమ్మకాల నియంత్రణ చట్టం అమలు పరుస్తూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కట్టడానికి తీర్మానం చేయడం జరిగినదని అందుకు గాను మణికొండ జాగీర్ సర్వే నంబర్ 65 లో చట్ట బద్దత కలిగిన పునర్వ్యవస్థీకరణ ఏర్పాట్లు చేయ వలసి ఉండగా అందుకు సంబంధిత మునిసిపల్ అధికారులు, అప్పటి పాలక వర్గం నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున కూర్చుని ఇందుకు సంబంధించిన పనులు చేపట్టకుండా పూర్తిగా విఫల మైనారని తెలియ చేయడం జరిగినది. గణేశ్ చౌక్ దగ్గరలో తిను బండరాలు అమ్మి బ్రతుకు బండీ వెళ్లదీస్తున్న ఒక మహిళకు సంబంధించిన కుర్చీలు, టేబుల్ లు, చత్రీ వగైరా మునిసిపల్ సిబ్బంది బలవంతంగా తీసుకెళ్లి 5000/- ఇస్తేనే వాపసు ఇస్తామని దౌర్జన్యం చేస్తున్నట్లు, ఇట్టి వ్యవహారంలో భాగస్వామ్యులై సంబంధించిన సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ శాఖ అధికారులను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, యాలల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, జై రామ్, భాను చందర్, బొడ్డు శ్రీధర్, బాబు రావు, ప్రవీణ్, రేఖ, దేవి ప్రియ, నరేశ్, మోహసిన్, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

## నకిలీ సిగరెట్లు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు

### పలు కిరాణా పాన్ షాప్, సూపర్ మార్కెట్లో ఆకస్మిక తనిఖీలు

### టాస్క్ ఫోర్స్ సీఐ నటేష్



ప్రజాబలం దినపత్రిక వేములవాడ ప్రతినిధి (ఫిబ్రవరి -24 )వేములవాడ పట్టణంలోని నకిలీ సిగరెట్ల అమ్మకాలపై టాస్క్ ఫోర్స్ సీఐ నటేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నకిలీ సిగరెట్ల విక్రయాలు జరుగుతున్నాయి అన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణంలో పలు కిరాణ షాపులు, సూపర్ మార్కెట్లు, పాన్ షాప్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రముఖ బ్రాండ్ల పేరుతో సిగరెట్లు విక్రయించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ విక్రయాలపై ఎవరైనా



పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు,ప్రజలు చట్టాలను గౌరవించి పాటించాలని సూచిస్తూ నకలి సిగరెట్ల తయారీ విక్రయాలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలని అక్రమ కార్య కలాపాలకు నిర్మూలనకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్ ,శివ, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పగడ్బందిగా నిర్వహించాలి

సిద్దిపేట పదవ తరగతి పరీక్షలు పగడ్బందిగా నిర్వహించాలని అధికారులనుజిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 నిర్వహణ గురించి చీఫ్ సూపరిడెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో మార్చి 14 వ తేదీ నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు 82 సెంటర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహిస్తున్నట్లు జిల్లాలో మొత్తం 15358 విద్యార్థులు అందులో బాలురు 7700, బాలికలు 7637, తో పాటు ప్రవేట్ విద్యార్థులు 21 పరీక్ష రాయనున్నారు. నిర్వహణ కోసం చీఫ్ సూపరిడెంట్ 82, డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు 82, కస్టోడియన్స్ ఆఫీసర్ లు 9 నియమించినట్లు తెలిపారు. 82 కేంద్రాల్లో వాష్ రూమ్స్ క్లీనింగ్, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, సెంటర్ లో ఏఎన్ఎం మెడికల్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరిడెంట్లు మీరు విధులు నిర్వహించే సెంటర్ లో అన్ని వసతులు ఉన్నాయని చెక్ చేసుకోవాలని సీసీ కెమెరాలు తప్పనిసరి, అన్ని గదుల్లో వెలుతురు వచ్చేలా ట్యూబ్ లైట్లు ఆమర్చుకోవాలని, పర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో నుండి సెంటర్ వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించి పరీక్ష సమయానికి గంట ముందే సెంటర్ కి చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ఏ సెంటర్ లో సైతం మాల్ ప్రాక్టీస్ జరగకుండా పగడ్బందిగా ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. సెంటర్ పరీక్ష నిర్వహించే పూర్తి బాధ్యత చీఫ్ సూపరిడెంట్ మాత్రమే అని పరీక్ష నిర్వహించే ఇన్విజిలేటర్ కు శిక్షణ అందించాలని తెలిపారు.జిల్లాలో పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి సెంటర్ లకు, పరీక్ష పూర్తయ్యాక పేపర్ లను పోలీస్ అధికారుల సమక్షం లో ఎస్కార్ట్ సహాయంతో తీసుకెళ్లాలని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 బోర్డ్ ప్రతి రూమ్ లో పరీక్ష రాసే విద్యార్థలు కు సమయం తెలపాలని సెంటర్ కి పరీక్ష సమయానికి కంటే 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు మినహాయింపు కల్పించినట్లు తెలిపారు.అందరూ అధికారులు సమన్వయంతో పనిచేసి విధులు ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో విజయ వంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రతి పరీక్ష కి నిర్వహణ 3, 4 రోజుల గ్యాబ్ ఉన్నందున చదువుకోడానికి స్కూల్ కి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రక్రియ సైతం వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. పిఎం- శ్రీ లో ఎంపిక చేసిన పాఠశాలలో మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు ఉన్నారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

### న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి


### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం



ప్రజాబలం దినపత్రిక వేములవాడ (ఫిబ్రవరి -24)నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టులో మహిళ న్యాయవాది అయినా జి. కళ్యాణి పై ఈనెల 22న దుండగులు దాడి చేయడానికి నిరసిస్తూ మంగళవారం రోజున వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ ,నేరెళ్ల తిరుమల గౌడ్, పిట్టల మనోహర్, పెంట రాజు, కోడిమ్యాల పురుషోత్తం, కనికరపు శ్రీనివాస్, గుజ్జె మనోహర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ ,స్రవంతి, అపర్ణ నాయిమా, తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఐదు నిమిషాల వరకు అనుమతి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 24:రాష్ట్రంలో జరగనున్న ఇంటర్ మీడియేట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి







పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. ఈసారి మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొని మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు గాను జిల్లాలో 151 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక లక్ష 35 వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, హై పవర్ కమిటీని ఎర్పాటు చేసి పూర్తి బందోబస్తుతో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు, సిసి కెమెరాలు ఏర్పాటు, వైద్య సదుపాయం, శానిటేషన్ ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షల సమయానుకూలంగా అదనపు బస్సులను కేటాయించడం జరిగిందని వివరించారు. పదవ తరగతి పరీక్షలకు కూడా ఉన్నతాధికారుల సూచనల మేరకు ఏర్పాటు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్లా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కూడా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి పాల్గొన్నారు.

# వదినపై మరిది కత్తి దాడి

భువనగిరి వదిన పై మరిది హత్యాయత్నం చేసిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామం లో చోటు చేసుకుంది. ఘటనలో వదిన లక్ష్మి కి తీవ్ర గాయాలు అయ్యాయి. వదిన పై మరిది బొంత ఆశయ్య అలియాస్ అశోక్ దాడి చేశాడు. బాధితురాలిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో భువనగిరి జిల్లా కేంద్ర హాస్పిటల్ కి తరలించారు. ఇటీవల అన్న నరసింహ మృతి చెందడంతో వదిన లక్ష్మి, మరిది అశోక్ కీ మధ్య భూమి పంచాయతీ నడుతోస్తోంది. ముందుగానే రెక్కీ నిర్వహించిన మరిది ఆశయ్య అలియాస్ అశోక్ పక్కా ప్రణాళిక తో ఇద్దరు మేన అల్లుళ్ల సహాయంతో కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో హత్య యత్నం చేశాడు. లక్ష్మీ తృటిలో తీవ్ర గాయాలతో తప్పించుకుంది. పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## విదేశీ మద్యం స్వాధీనం

మెదక్ నర్సాపూర్ (మం) కాగజ్ మద్దూర్ లో భారీగా విదేశీ మధ్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు. మరిడి ఇండస్ట్రీస్ పేరుతో ఉన్న బయో పరిశ్రమలో అక్రమంగా నిలువ ఉంచిన సుమారు 50 కాటన్ల విదేశీ మధ్యాన్ని గుర్తించిన పోలీసులు పరిశ్రమకు చేరుకుని విదేశీ మద్యం బాటిళ్లను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నారు.

# గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 :** ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిపిఓ/ఆర్ ఐ యాప్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి తహసిల్దార్ మల్లికార్జున్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వి.ఆర్.ఓ., వి.ఆర్.ఏ. లుగా సేవలు అందించిన వారు గ్రామంలో జరిగే అన్ని విషయాలను ప్రభుత్వానికి అందించి ప్రజా సంక్షేమం కోసం చర్యలు తీసుకునేందుకు గ్రామ పాలన అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో ధ్రువపత్రాల జారీ, లబ్ధిదారుల ఎంపిక జి పి ఓ ల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు.కులం,ఆదాయం ఇతర ధ్రువపత్రాల కొరకు మీ సేవా ద్వారా అందిన దరఖాస్తులను యాప్ ద్వారా పరిశీలించి పరిష్కరించవచ్చుని,తద్వారా సమయం ఆదావుతుందని, పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని,గత అనుభవం దృష్ట్యా రికార్డులపై గ్రామ పాలన అధికారులు అవగాహన కలిగి ఉన్నారని,ఈ మేరకు సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సర్వేయర్ కు సహాయకులుగా వెళ్లవలసి ఉంటుందని,తద్వారా గ్రామ సంబంధిత భూములపై అవగాహన పొందుతుందని,గ్రామ పాలన అధికారులు తమ విధులు, అధికారాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విరాసత్, ముటేషన్ల విషయంలో మోకా మీద విచారణ జరపాలని సూచించారు. విధుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 24(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన పెద్ద గొల్ల పాండు అనారోగ్యంతో బాధపడుతు సోమవారం రాత్రి మృతి చెందదు అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. పాండు అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపగా స్థానిక మాజీ సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మనిలా సురేశ్ కుమార్ యాదవ్,తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు.. ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి సురేశ్,హరి కిషన్ రెడ్డి, మల్లా రెడ్డి, సంజీవ్ యాదవ్, వార్డు సభ్యుడు సామెల్,శేఖర్, మాణిక్యం,రవి, భాగయ్య, అనంతయ్య, భాస్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు

# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 :** 10వ తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్, విద్యుత్, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్.సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని,పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి.అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,ప్రశ్నపత్రాల రవాణాలో పోలీస్ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలో



సిబ్బంది, సి సి కెమెరాలు,త్రాగునీరు, మూత్రశాలలు, వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని, ఫర్నిచర్ పరిశీలించుకోవాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లను అనుమతించడం జరగదని తెలిపారు.క్లాక్ రూమ్, కంట్రోల్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అల్పాహారం పథకం క్రింద సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కొరకు 21 జిల్లాల నుండి భూ వివరాలు అందించడం జరిగిందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజన శాలల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదనపు డి జి పి మాట్లాడుతూ...పరీక్ష కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని,పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షల కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి,ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా

## నిర్వహించాలిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 :** జిల్లాలో జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.చంద్రయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులు, ముఖ్య పర్యవేక్షకులు,శాఖ అధికారులు,రూట్ అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్ష రోజున పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్నాపత్రాలు తరలించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేటు బయట క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ సంబంధిత వార్తలు ప్రసారమైతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఏమైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, పరీక్షా కేంద్రంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు కేటాయించిన ప్రకారంగా ప్రశ్నాపత్రాలు వెళ్లేలా అధికారులు పర్యవేక్షించాలని,పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని, అభ్యర్థులను లోనికి అనుమతించ సమయంలో పకడ్బందీగా తనిఖీ నిర్వహించాలని తెలిపారు.పరీక్ష సమయం ముగిసే వరకు విద్యార్థులను బయటకు అనుమతించకూడదని సూచించారు.పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పీర్ మహమ్మద్ చొరవతో 11 వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాబలం దినపత్రిక వేములవాడ ఫిబ్రవరి -24** వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో గత కొద్ది రోజులుగా రోడ్డు బాగోలేక ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో వార్డు ప్రజల కోరిక సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పీర్ మహమ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా సిసి రోడ్డు లేక గుంతల రోడ్లలో 11వ వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వేములవాడ ఎమ్మెల్యే శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దానికి వారు 6 లక్షల నిధులతో సుమారు 110 మీటర్ల పొడవున సిసి రోడ్డు నిర్మాణానికి డబ్బులు మంజూరు చేయించినందుకు వార్డు ప్రజల పక్షాన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానికంగా ఉండే 11 వ వార్డు ప్రజలు సిసి రోడ్డు నిర్మాణానికి కృషిచేసిన పీర్ మహమ్మద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 27 నుండి పట్టాభి రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో ఉన్న గుండం ఆంజనేయస్వామి క్షేత్రం వద్ద నూతనంగా నిర్మించిన పట్టాభి రామాలయంలో ఈనెల 27 నుండి 3 రోజులపాటు సీతారాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సీనియర్ పురోహితుడు జానకిరామయ్య శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, యాగశాల ప్రవేశం, ఇంకా తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్చి 1వ తేదీ వేదమంత్రోచారణ మధ్య సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహోత్సవాల సందర్భంగా చెక్కభజన, కోలాటం తోపాటు భజన పోటీలు ఏర్పాటు చేసినట్లు వారు అన్నారు. అనంతరం పేరు సోమల విష్ణు కంటి క్షేత్ర పీఠాధిపతి రామ్మోహన్ స్వామి, శ్రీనివాస్ ఆచారి, విష్ణు స్వామిలు ఆధ్యాత్మిక తమ ప్రసంగాలను వినిపిస్తారని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** టీజేఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎన్నో వేషన్ నిర్వహించబోతోంది కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ జిల్లాలకు సంబంధించిన యువతను ప్రోత్సహించడానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు టీజీఏసి కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, ఆఖఖీూ, ఇఆూ , ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి:

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి, మార్చి 18 వరకు, 8635 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 8891 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 17,526 విద్యార్థులు, 31 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 52 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 10,928 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఐఈఓ గణేష్ జాదవ్, డిపివో రమేష్, వైద్య, రవాణా, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బోథ్ తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస పురుషుల డిగ్రీ కళాశాల కు సంబంధించిన 2026-27 విద్యా సంవత్సర వాల్ పోస్టర్, ఫ్లెక్సీ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ ఏం.శివకృష్ణ, అధ్యాపకులు గణేష్, సురేందర్, ప్రీతంపాటిల్, లైబ్రేరియన్ జి.ప్రవీణ్, తదితరులు.

## ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి, మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

## శాంతి భద్రతల దృశ్య సెక్షన్ 189 కింద నిషేదాజ్ఞలు అమలు

## ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



**ప్రజా బలం దినపత్రిక వేములవాడ ఫిబ్రవరి -24** వేములవాడ మండల పరిధిలో 25.02.2026 నుండి 18.03.2026 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని అట్టి పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతల పరిరక్షణ కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 189 కింద నిషేధ ఆజ్ఞలు ఉంటాయని అవి ప్రభుత్వ జూనియర్ పాఠశాల, వివేకానంద జూనియర్ పాఠశాల, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ పాఠశాల, లలో ఈ పరీక్ష సెంటర్ల పరిసరాల వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిషేదాజ్ఞలు ఉంటాయని, అలాగే పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో అమల్లోకి వస్తాయని 5 గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని కోచింగ్ సెంటర్ ప్రతినిధులు,తల్లిదండ్రులు ఇతర అనధికార వ్యక్తులు తిరగడం నిషేధం అని, లౌడ్ స్పీకర్లు సౌండ్ సిస్టంలు నిషేధం అని, ఫోటో కాపీ జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు, మొబైల్ ద్వారా పరీక్ష లకు సహాయం చేసే కార్యకలాపాలు పరీక్ష సమయాల్లో మూసివేయాలని అట్టి ఆదేశాలను ఎవరు ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రూ.75 కోట్లు ఖర్చు చేసి మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు ఇవ్వనున్న తెలంగాణ ప్రభుత్వం




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్సు పథకం కోసం మహిళలందరికీ ప్రత్యేకంగా స్మార్ట్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వం,జూన్ 2వ తేదీ నుండి ప్రతీ జిల్లాలో ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుని స్మార్ట్ కార్డులు జారీ చేయాలని నిర్ణయం,పైలట్ ప్రాజెక్టులో దాదాపు 5 లక్షల మహిళలకు స్మార్ట్ కార్డులు దక్కనున్నట్లు, దానికి రూ.75 కోట్లు ఖర్చు అవుతాయని, ఆ ఖర్చు అంత ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేసిన ఆర్టీసీ యాజమాన్యం,5లక్షల కార్డులకు రూ.75 కోట్లు అంటే ఒక్కో కార్డు దాదాపు రూ.1500 ఖర్చు అవుతుందా అని విమర్శిస్తున్న విశ్లేషకులు.....

# హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రకాశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని పి.డి.యస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ కోరారు..పి.డి.యస్.యూ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఒంగోలులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఫీజ్ రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేస్తున్నామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని దీనితో కాలేజ్ యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.జి.ఓ.నెంబర్ 70 రద్దు చేస్తామని తెలిపారు.దానిని రద్దు పర్చలేదని పి.జి విద్యార్థులకు స్కాలర్ షిఫ్ ఇవ్వడం లేదు,అలాగే ప్రకాశం జిల్లాలో ఉన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కి ఇంత వరకు నిధులు కేటాయించలేదని,ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు సొంత బిల్డింగ్స్ లేవు మెస్స్ సరిగా ఉండటం లేదని అక్కడ విద్యార్థులు ఆందోళన చేస్తున్న పట్టించుకోవడం లేదని ఈ జిల్లాకు సంబంధించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, హాస్టల్ లో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదు నిరుద్యోగ భృతి లేదని తెలిపారు.కూటమి ప్రభుత్వం వెంటనే ఫీజ్ రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com